విలేకరులు కావలెను
TELANGANA VANI TELUGU DAILY R N I No. APTEL/2012/53127
తెలంగాణ వాణి
తెలంగాణ వ్యాప్తంగా అన్ని జిల్లాలు, నియోజకవర్గాలు, మండలాల వారిగా విలేకర్లు కావలెను.
పొలిటికల్, ప్రజాసమస్యలు, అక్రమాలపై వార్తలు రాసే పట్టు కలిగిన వారికి మొదటి ప్రాధాన్యత ఇవ్వబడును
9703247143



TELANGANA VANI TELUGU DAILY

R N I No. APTEL/2012/53127

# తెలంగాణ వాణి

తెలుగు దినపత్రిక



తెలంగాణ వాణి TV
THE VOICE OF TELANGANA
ఎడిటర్ జేరిపోతుల సంపత్
9912758107



సంపుటి: 16 | శుక్రవారం 9.10. 2026 | ఎడిటర్: జేరిపోతుల సంపత్ | కరీంనగర్ | పేజీలు 8 | వెల: 5.00


## బూడిదగడ్డ కమ్యూనిటీ హాల్‌పై తప్పుడు ప్రచారం సరికాదు

- ప్రభుత్వ అనుమతులతోనే శంకుస్థాపన జరిగిందంటున్న పరిరక్షణ కమిటీ
- రూ.70 లక్షల నిర్మాణంపై అపోహలు వద్దని స్పష్టం
- స్థల వివాదాన్ని అధికారిక రికార్డులతో తేల్చాలని డిమాండ్



**కొత్తగూడెం, అక్టోబర్ 8 (తెలంగాణ వాణి)**

కొత్తగూడెం కార్పొరేషన్ పరిధిలోని బూడిదగడ్డలో ప్రతిపాదిత కమ్యూనిటీ హాల్ స్థలంపై కొన్ని పత్రికల్లో వస్తున్న వార్తల్లో వాస్తవికత లేదని బూడిదగడ్డ పరిరక్షణ కమిటీ పేర్కొంది. కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి సంబంధించి కొన్ని పత్రికల్లో వాస్తవాలను పూర్తిగా పరిశీలించకుండానే వార్తలు ప్రచురితమవుతున్నాయని ఆరోపించిన కమిటీ సభ్యులు, ప్రజా అవసరాల కోసం చేపట్టిన నిర్మాణంపై అనవసరమైన అపోహలు సృష్టించకుండా, ప్రభుత్వ రికార్డుల ఆధారంగా వాస్తవాలను ప్రజల ముందుంచాలని కోరారు.

### రూ.70 లక్షలతో కమ్యూనిటీ హాల్

బూడిదగడ్డ ప్రాంత ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల్లో భాగంగా కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి సుమారు రూ.70 లక్షలు కేటాయించినట్లు కమిటీ తెలిపింది. అప్పటి మున్సిపల్ కౌన్సిల్ తీర్మానం ప్రకారం 2024లోనే ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ఆధ్వర్యంలో, అప్పటి మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ వేల్పుల దామోదర్ సమన్వయంతో శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించినట్లు వారు స్పష్టం చేశారు. అయితే కమ్యూనిటీ హాల్ కు కేటాయించిన స్థలంపై కన్నేసిన కొందరు రాజకీయ పెద్దలు అసత్యాలను తమకు అనుకూలంగా ఉన్న కొన్ని పత్రికల్లో ప్రచురింప చేసి వాటిని నిజాలని చెప్పే ప్రయత్నం చేస్తున్నారని పరిరక్షణ కమిటీ ఆవేదన వ్యక్తం చేశారు.

### పక్క స్థలంపై జీఓతో కొత్త కోణం

కమ్యూనిటీ హాల్ స్థలానికి సమీపంలోని మరో స్థలాన్ని 2017లో జీఓఎంఎస్ నంబర్ 571 ద్వారా ప్రభుత్వం డీసీసీబీ బ్యాంకుకు కేటాయించినట్లు కమిటీ పేర్కొంది. అయితే ఆ స్థలానికి సంబంధించిన రికార్డులు, సర్వే వివరాలు, ప్రభుత్వ ఉత్తర్వులు, రెవెన్యూ పత్రాలను సమగ్రంగా పరిశీలించినప్పుడే వాస్తవ పరిస్థితి పూర్తిగా స్పష్టమవుతుందని తెలిపింది. ఇదే సమయంలో 143 సర్వే నంబర్లలో తమకూ హక్కులు ఉన్నాయని పేర్కొంటూ కొందరు ప్రైవేటు వ్యక్తులు కమ్యూనిటీ హాల్ కు కేటాయించిన స్థలంలోకి రావడంతో అప్పటి వైస్ చైర్‌పర్సన్ వేల్పుల దామోదర్ ఈ విషయాన్ని సంబంధిత ప్రభుత్వ అధికారులతో పాటు డీసీసీబీ యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లినట్లు కమిటీ వెల్లడించింది.

### రికార్డులే కీలకం

ప్రభుత్వ భూములు, ప్రజా అవసరాల కోసం కేటాయించిన స్థలాలు, ప్రభుత్వ నిధులతో చేపట్టే నిర్మాణాల విషయంలో వివాదాలు తలెత్తితే రాజకీయ ఆరోపణలు లేదా ప్రచారాల ఆధారంగా కాకుండా అధికారిక రికార్డుల ఆధారంగా నిర్ణయం తీసుకోవాల్సిన అవసరం ఉందని కమిటీ పేర్కొంది. సంబంధిత రెవెన్యూ రికార్డులు, ప్రభుత్వ ఉత్తర్వులు, మున్సిపల్ తీర్మానాలు, స్థలానికి సంబంధించిన పత్రాలను అధికారులు పరిశీలించి వాస్తవాలను స్పష్టం చేయాలని కోరింది.

### మూడు డివిజన్ల ప్రజల్లో ఆసక్తి

బూడిదగడ్డ కమ్యూనిటీ హాల్ నిర్మాణం కేవలం ఒక ప్రాంతానికి సంబంధించిన అంశం కాకుండా 10, 11, 49 డివిజన్ల ప్రజలకు ఉపయోగపడే ప్రజా వసతిగా మారనుందని కమిటీ పేర్కొంది. నిర్మాణం పూర్తయితే స్థానిక ప్రజలకు వివాహాలు, సమావేశాలు, సామాజిక కార్యక్రమాలకు ఉపయోగపడే అవకాశం ఉంటుందని తెలిపింది. ఇలాంటి ప్రజా ప్రయోజన ప్రాజెక్టుపై వివాదాలు కొనసాగకుండా అధికారులు తక్షణమే రికార్డులను పరిశీలించి స్పష్టత ఇవ్వాలని స్థానికులు కోరుతున్నారు. కమ్యూనిటీ హాల్ స్థలంపై వార్తలు ప్రచురించే ముందు సంబంధిత అధికారుల వివరణ, ప్రభుత్వ ఉత్తర్వులు, మున్సిపల్ తీర్మానాలు, రెవెన్యూ రికార్డులను పరిశీలించాలని బూడిదగడ్డ పరిరక్షణ కమిటీ మీడియాను కోరింది. వాస్తవాలను పూర్తిగా తెలుసుకోకుండా ప్రచురించే వార్తలతో ప్రజల్లో అపోహలు ఏర్పడే అవకాశం ఉందని పేర్కొంది. కమ్యూనిటీ హాల్ నిర్మాణం చట్టబద్ధతపై స్పష్టత రావాలంటే రికార్డుల పరిశీలన, అధికారిక విచారణే మార్గమని, ప్రజా ప్రయోజనాలకు సంబంధించిన అంశాన్ని రాజకీయ లేదా వ్యక్తిగత వివాదంగా మార్చకుండా అధికారులు పారదర్శకంగా వ్యవహరించాలని బూడిదగడ్డ పరిరక్షణ కమిటీ విజ్ఞప్తి చేసింది.

## జీఎస్టీ సంస్కరణల్లో రాష్ట్రాల ప్రయోజనాలు కాపాడాలి

### డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క



**ఢిల్లీ (తెలంగాణ వాణి)**

జీఎస్టీ సంస్కరణలను స్వాగతిస్తూనే రాష్ట్రాల ఆదాయ ప్రయోజనాలను కేంద్రం పరిరక్షించాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు స్పష్టం చేశారు. న్యూఢిల్లీలో జరిగిన 57వ జీఎస్టీ కౌన్సిల్ సమావేశంలో ఆయన పాల్గొని రాష్ట్ర గళాన్ని బలంగా వినిపించారు. నిజాయితీగా పన్నులు చెల్లించే వారికి విధానాలను మరింత సరళీకరించాలని, అదే సమ యంలో ఉద్దేశపూర్వకంగా మోసాలు, ఎగవేతలకు పాల్పడే వ్యవస్థీకృత ముఠాలపై జీరో టాలరెన్స్ విధానాన్ని అమలు చేయాలని తేల్చిచెప్పారు. కేంద్రం, రాష్ట్రాల మధ్య పరస్పర విశ్వాసమే జీఎస్టీ అమలుకు మూలస్తంభమని ఆయన గుర్తుచేశారు. రాష్ట్ర సొంత పన్ను ఆదాయంలో జీఎస్టీ వాటా దాదాపు 35 శాతం ఉందని భట్టి తెలిపారు. మోటార్ వాహనాలు, క్యాపిటల్ గూడ్స్, ఇన్‌పుట్ సర్వీసుల రీఫండ్‌లకు సంబంధించిన మార్పుల వల్ల తెలంగాణకు తీవ్ర ఆర్థిక నష్టం వాటిల్లుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. మోటార్ వాహనాల విషయంలో కేంద్రం వేసిన అంచనాల ప్రకారమే రాష్ట్రానికి ఏటా రూ.800 కోట్ల ఆదాయం తగ్గుతుందని, రాష్ట్ర సొంత అంచనాల ప్రకారం ఈ నష్టం రెట్టింపు కంటే ఎక్కువే వ్యక్తం

## సమన్వయంతోనే సక్సెస్

- పెట్టుబడుల గమ్యస్థానం తెలంగాణ
- ఇన్వెస్ట్ తెలంగాణ తొలి గవర్నింగ్ కౌన్సిల్ భేటీ
- రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు



హైదరాబాద్, తెలంగాణ వాణి) రాష్ట్రంలో పెట్టుబడులను మరింతగా ఆకర్షించడం, పారిశ్రామికాభివృద్ధిని వేగవంతం చేయడం, తెలంగాణను దేశంలోనే అత్యుత్తమ పెట్టుబడి గమ్యస్థానంగా తీర్చిదిద్దే లక్ష్యంతో ఏర్పాటు చేసిన ఇన్వెస్ట్ తెలంగాణ గవర్నింగ్ కౌన్సిల్ తొలి సమావేశం బుధవారం డా. బి.ఆర్. అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో జరిగింది. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు. రాష్ట్రంలో పెట్టుబడులకు అనుకూలమైన వాతావరణాన్ని మరింత బలోపేతం చేయడం మిగతా 2లో..

## సామాన్యులపై వడ్డీ పిడుగు

- ఆర్థిక సవాళ్లతో రెపో రేటు పెంపు
- రెపో రేటు 5.50 శాతానికి పెంపు
- 25 బేసిస్ పాయింట్లు పెంచిన ఆర్‌బీఐ
- ఆగస్టులో ద్రవ్యోల్బణం 4.82 శాతానికి చేరిక
- ద్రవ్య విధాన కమిటీ సమావేశంలో నిర్ణయం
- ద్రవ్యోల్బణం భారీగా పెరిగే అవకాశం!!
- 'జంబో హైక్' వైపు మొగ్గు
- ఆర్‌బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా
- ఎస్‌బీఐ అడ్వైజర్ డాక్టర్ సౌమ్య కాంతి ఘోష్



హైదరాబాద్ తెలంగాణ వాణి) ప్రపంచ వ్యాప్తంగా ఆర్థిక పరిస్థితులు సవాళ్లుగా మారుతున్న వేళ రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కీలక మిగతా 2లో..

## వరి వద్దు ఆరుతడి మేలు

- భూగర్భ జలాలను బట్టే పంట ఎంపిక
- వ్యవసాయ శాఖ కార్యదర్శి సురేంద్ర మోహన్



ఎల్‌నినో ప్రభావం వల్ల ఈసారి వర్షాలు, ఉష్ణోగ్రతల్లో హెచ్చుతగ్గులు ఉండే అవకాశం ఉన్నందున, రానున్న యాసంగిలో రైతులు వరికి బదులు తక్కువ నీటితో పండే పంటల వైపు మళ్లేలా చూడాలని వ్యవసాయ ఉత్పత్తి కమిషనర్, వ్యవసాయ శాఖ కార్యదర్శి కె. సురేంద్ర మోహన్, జిల్లా వ్యవసాయ అధికారులను ఆదేశించారు. రబీ మిగతా 2లో..

## పేక మేడలా కూలిన భవంతి

- ఢిల్లీలో కుప్పకూలిన 5 అంతస్థుల భవనం
- ఇళ్ల నుంచి రోడ్లపైకి పరుగులు తీసిన ప్రజలు
- శిథిలాల తొలగింపు చర్యలను వేగవంతం
- శిథిలాల నుంచి నలుగురిని కాపాడిన స్థానికులు



హైదరాబాద్ తెలంగాణ వాణి) దేశ రాజధాని ఢిల్లీలో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. ఈశాన్య ఢిల్లీలోని సీమపురి ప్రాంతంలో బుధవారం మధ్యాహ్నం ఓ ఐదు అంతస్తుల భవనం పేకమేడలా కుప్పకూలింది. కళ్లముందే భారీ భవనం నేలమట్టం కావడంతో ఆ ప్రాంతంలో తీవ్ర భయాందోళనలు మిగతా 2లో..

## 'రోడ్ డస్ట్' కట్టడికి వ్యూహం

- సమన్వయంతో స్వచ్ఛ వాయు లక్ష్య సాధన
- వాయు నాణ్యత పర్యవేక్షణ వ్యవస్థ బలోపేతం
- ప్రజా రవాణాలో ఎలక్ట్రిక్ బస్సుల వినియోగం పెంపు
- స్వచ్ఛ వాయు సర్వేక్షణలో తెలంగాణకు గుర్తింపు
- టిజిపిసిబి మెంబర్ సెక్రటరీ రవి వెల్లడి



హైదరాబాద్ తెలంగాణ వాణి) తెలంగాణలో వాయు కాలుష్య నియంత్రణ, వాయు నాణ్యత మెరుగుదల కోసం ఎయిర్ క్వాలిటీ మానిటరింగ్ కమిటీ(ఎక్యూఎంసి) ఆధ్వర్యంలో చేపడుతున్న కార్యక్రమాలు సత్ఫలితాలనిస్తున్నాయని అటవీ, పర్యావరణ, సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ అహ్మద్ నదీమ్ అన్నారు. శాస్త్రీయ పర్యవేక్షణ, కాలుష్య మూలాల గుర్తింపు, నియంత్రణ చర్యలు, మిగతా 2లో..

## సొంతూళ్లకు వెళ్లేందుకు ఆర్టీసీ ప్రత్యేక బస్సులు

- దసరా పండుగకు 7 వేల ప్రత్యేక బస్సులు
- తెలంగాణ రాష్ట్ర ఆర్టీసీ కీలక నిర్ణయం!
- ప్రత్యేక బస్సుల ఛార్జీలలో మార్పు



హైదరాబాద్ తెలంగాణ వాణి) : దసరా పండుగ నేపథ్యంలో సొంతూళ్లకు వెళ్లే వారిని క్షేమంగా గమ్యస్థానాలకు చేరవేసేందుకు తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టీజీఎస్‌ఆర్టీసీ) పూర్తి స్థాయిలో సన్నద్ధమైంది. ఈ పండుగకు 7 వేల ప్రత్యేక బస్సులను నడపాలని యాజమాన్యం నిర్ణయించింది. ఇందులో భాగంగా కరీంనగర్ జోన్ నుంచి మొత్తం 3533 బస్సులు నడుపుతోంది. రీజియన్ల వారిగా ఆదిలాబాద్ 431, నిజామాబాద్ 719, కరీంనగర్ 1175, వరంగల్ 530, ఖమ్మం 678, హైదరాబాద్ జోన్ నుంచి 2155 బస్సులు నడుపుతుండగా రీజియన్ల వారిగా మిగతా 2లో..

## 14న భారీ బహిరంగ సభ : హరీష్ రావు



కాంగ్రెస్ ప్రభుత్వంపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీష్ రావు తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. రాష్ట్ర చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా కాంగ్రెస్ పాలనలో సింగరేణి కార్మికులు రోడ్డున పడ్డారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. నిలిచిపోయిన సింగరేణి గుర్తింపు యూనియన్ ఎన్నికలను వెంటనే నిర్వహించాలని, ప్రభుత్వం సింగరేణికి చెల్లించాల్సిన బకాయిలను తక్షణమే విడుదల చేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ హయాంలో ప్రతీ ఏటా బొగ్గు ఉత్పత్తిని పెంచగా, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ఏకంగా 12 మిలియన్ టన్నుల ఉత్పత్తి పడిపోయిందని ఆరోపించారు. సంస్థ రోజురోజుకూ దిగజారిపోతోందని, సింగరేణిని కుంభకోణాల గనిగా మార్చేశారని విమర్శించిన ఆయన, ఉత్పత్తి పడిపోవడంపై డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ క్రమంలో కార్మికుల సమస్యలపై పోరాడేందుకు అక్టోబర్ 14న రామగుండంలో భారీ బహిరంగ సభ నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సభను విజయవంతం చేయాలని సింగరేణి కార్మికులకు పిలుపునిచ్చారు.

## ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం ఆందోళనలు కొనసాగిస్తాం: మహేశ్ గౌడ్

**హైదరాబాద్ తెలంగాణ వాణి)**

నగరంలో ఓటు హక్కు పరిరక్షణ కోసం తెలంగాణ కాంగ్రెస్, ఇండియా కూటమి చేపట్టిన ఆందోళన ఉద్రిక్తతకు దారితీసింది. సీఈసీ జ్ఞానేశ్‌కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ.. సేవ్ డెమోక్రసీ పేరుతో కాంగ్రెస్, ఇండియా కూటమి నేతలు చలో లోక్‌భవన్ చేపట్టారు. నెక్లెస్ రోడ్డు ఇందిరాగాంధీ విగ్రహం నుంచి లోక్‌భవన్ వరకు భారీ ర్యాలీగా బయలుదేరిన నేతలను లోక్ భవన్ సమీపంలో పోలీసులు అడ్డుకున్నారు. బారికేడ్లు దాటి ముందుకు వెళ్లేందుకు నేతలు ప్రయత్నించడంతో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్‌తో పాటు మంత్రులు పొన్నం ప్రభాకర్, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, అడ్లూరి లక్ష్మణ్‌కుమార్, వాకిటి శ్రీహరి, జూపల్లి కృష్ణారావు, రాజ్యసభ సభ్యుడు వేం నరేందర్ రెడ్డి, పలువురు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, సీపీఐ, సీపీఎం, తెలంగాణ జన సమితి నాయకులను అదుపులోకి తీసుకొని వివిధ పోలీస్ స్టేషన్లకు తరలించారు.పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ.. కేంద్ర ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ వైఖరిని తప్పుబట్టారు. ఇంత పెద్ద ఎత్తున వ్యతిరేకత వస్తున్నా కూడా పదవిలో కొనసాగడం సరికాదన్నారు. తక్షణమే ఆయన స్వచ్ఛందంగా రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఓటర్ల జాబితా సవరణపై ప్రజల్లో అనుమానాలు ఉన్నాయని, వాటిని నివృత్తి చేసే పరిస్థితుల్లో కేంద్ర ఎన్నికల సంఘం లేదని ఆరోపించారు. ఓటు హక్కును కాపాడాల్సిన బాధ్యత ఎన్నికల సంఘంపై ఉందని.. ఎన్నికల ప్రక్రియపై ప్రజలకు పూర్తి విశ్వాసం కలిగేలా పారదర్శకత పాటించాలని డిమాండ్ చేశారు. ఢిల్లీలో రాహుల్‌గాంధీ, ప్రియాంకాగాంధీ సహా ఇండియా కూటమి నేతలను పోలీసులు అదుపులోకి తీసుకున్న ఘటనను రాష్ట్ర కాంగ్రెస్ నేతలు ఖండించారు. ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం తమ ఆందోళనలు కొనసాగుతాయని స్పష్టం చేశారు.

## ఎఫ్‌టీఎల్ ప్రాంతాన్ని పరిరక్షించాలి



**చౌటుప్పల్, అక్టోబర్ 8 (తెలంగాణ వాణి డివిజన్ ప్రతినిధి):**
రెడ్డి చెరువు ఎఫ్‌టీఎల్ ప్రాంతాన్ని పరిరక్షించాలని కోరుతూ చౌటుప్పల్ మున్సిపల్ బీఆర్ఎస్ ఫ్లోర్ లీడర్ కొయ్యడ శేఖర్ గౌడ్ గురువారం తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. తంగడపల్లి రెవెన్యూ పరిధిలోని 22-ఏ నిషేధిత జాబితాలో ఉన్న భూముల నుంచి కొందరు అక్రమంగా మట్టి తరలించి చెరువు ఎఫ్‌టీఎల్ ప్రాంతాన్ని నింపుతున్నారని తెలిపారు. అధికారులు వెంటనే స్థలాన్ని పరిశీలించి, మట్టి తరలింపు వ్యవహారంపై విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరారు. శేఖర్ గౌడ్‌తో పాటు పలువురు స్థానికులు పాల్గొన్నారు.

## డెంగీ బాధిత కుటుంబానికి బీజేపీ అండ



**వనపర్తి, అక్టోబర్ 8 (తెలంగాణ వాణి ప్రతినిధి)**
డెంగీ జ్వరంతో మృతి చెందిన కొండపల్లి నందిని కుటుంబాన్ని బీజేపీ నాయకులు పరామర్శించి, రూ.5,000 ఆర్థిక సహాయం అందించారు. వనపర్తి పట్టణం 8వ వార్డు బుడగ జంగాల కాలనీలో నందిని భర్త కొండపల్లి నీలకంఠంను కలిసి కుటుంబానికి భరోసా కల్పించారు. బీజేపీ మాజీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, వనపర్తి నియోజకవర్గ నాయకులు అయ్యంగారి ప్రభాకర్ రెడ్డి ఆర్థిక సహాయం అందించారు. డెంగీ, ఇతర జ్వరాల నివారణకు పట్టణంలో పారిశుద్ధ్య, దోమల నివారణ చర్యలు ముమ్మరం చేయాలని బీజేపీ పట్టణ అధ్యక్షుడు బత్తిని మధు కోరారు. కార్యక్రమంలో రామన్నగారి వెంకటేశ్వర్ రెడ్డి, పెద్ది రాజు, నక్క మహేష్, విజయకుమార్ సాగర్, కడమంచి శివ, ఎం. నరసింహ, చిన్న ముత్యాలు, కొండపల్లి రోశయ్య తదితరులు పాల్గొన్నారు.

## పెబ్బేరు పాలిటెక్నిక్ హాస్టల్లో విద్యార్థినులు అస్వస్థత



**వనపర్తి : అక్టోబర్ 8,(తెలంగాణ వాణి ప్రతినిధి)**
వనపర్తి జిల్లా పెబ్బేరు పట్టణ శివారులోని మహిళా
పాలిటెక్నిక్ కళాశాల హాస్టల్లో బుధవారం రాత్రి చికెన్ తిన్న అనంతరం సుమారు 40-50 మంది విద్యార్థినులు అస్వస్థతకు గురైనట్లు సమాచారం. విద్యార్థినులను హాస్టల్ సిబ్బంది పెబ్బేరు పీహెచ్సీకి తరలించి వైద్య పరీక్షలు చేయించినట్లు తెలుస్తోంది. అయితే దీనిని ఫుడ్ పాయిజన్గా కాకుండా వైరల్ ఫీవర్గా చూపించే ప్రయత్నం జరుగుతోందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. హాస్టల్లో హెల్త్ క్యాంప్ జరిగిన విషయంపై ప్రిన్సిపల్ సమాచారం లేదని చెప్పడం కూడా చర్చనీయాంశంగా మారింది. విషయం వెలుగులోకి రావడంతో పెబ్బేరు మున్సిపల్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, కాంగ్రెస్ టౌన్ ప్రెసిడెంట్ దయాకర్ రెడ్డి తదితరులు కళాశాలను సందర్శించి విద్యార్థినులను పరామర్శించారు. అస్వస్థతకు గురైన ఓ విద్యార్థినిని వెంటనే కారులో పెబ్బేరు పీహెచ్సీకి తరలించగా, అనంతరం 108 అంబులెన్స్ ద్వారా మరికొందరు విద్యార్థినులను ఆసుపత్రికి తరలించారు. విద్యార్థినుల ఆరోగ్య పరిస్థితిపై స్పష్టమైన వివరాలు వెల్లడించాలని, ఘటనపై ఉన్నతాధికారులు సమగ్ర విచారణ చేపట్టి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

## విద్యార్థుల ప్రాణాలతో చెలగాటం: బీఆర్ఎస్



**వనపర్తి, అక్టోబర్ 8 (తెలంగాణ వాణి ప్రతినిధి):**
గురుకులాలు, ప్రభుత్వ హాస్టళ్లలో వరుసగా ఫుడ్ పాయిజనింగ్ ఘటనలు జరుగుతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని బీఆర్ఎస్ జిల్లా అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్ ఆరోపించారు. పెబ్బేరు పాలిటెక్నిక్ కళాశాలలో కలుషిత ఆహారం కారణంగా 46 మంది విద్యార్థులు అస్వస్థతకు గురైన ఘటనపై ఆయన, బీఆర్ఎస్వీ జిల్లా కన్వీనర్ హేమంత్ ముదిరాజ్ స్పందించారు. నాసిరకం ఆహార సరఫరా చేస్తున్న కాంట్రాక్టర్లపై క్రిమినల్ కేసులు నమోదు చేసి, బాధ్యులైన అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బాధిత విద్యార్థులకు మెరుగైన వైద్యం అందించాలని, లేకపోతే జిల్లా వ్యాప్తంగా ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్వి నాయకులు సూర్యావంశం గిరి, హలీమ్ ఇతర ప్రజాసంఘాల నాయకులు, విద్యార్థి నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# గిరిజన ఆశ్రమ పాఠశాలపై విద్యార్థి సంఘాల ధర్నా

### వారం రోజుల్లో హెచ్ఎంను తొలగిస్తాం: డీటీడీఓ హామీ



**వనపర్తి, అక్టోబర్ 8 (తెలంగాణ వాణి ప్రతినిధి)**
ఖిల్లా ఘన్‌పూర్ గిరిజన ఆశ్రమ పాఠశాల, వసతిగృహంలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ విద్యార్థి సంఘాల నాయకులు గురువారం వనపర్తి డీటీడీఓ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. బంజారా విద్యార్థి సేవాదళ్ రాష్ట్ర అధ్యక్షుడు శివనాయక్ ఆధ్వర్యంలో నిర్వహించిన ధర్నాలో విద్యార్థులపై దాడుల ఆరోపణలపై



సమగ్ర విచారణ జరిపి, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం అందించడం లేదని, నాణ్యత లేని ఆహారం అందిస్తున్నారని నాయకులు ఆరోపించారు. విద్యార్థులు సమస్యలను ప్రశ్నిస్తే బెదిరింపులకు పాల్పడుతున్నారనే ఆరోపణలపై అధికారులు నిష్పక్షపాతంగా విచారణ చేపట్టాలని కోరారు. విద్యార్థుల భద్రతకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ధర్నా సందర్భంగా వారం రోజుల్లో హెచ్ఎంను తొలగించేలా చర్యలు తీసుకుంటామని డీటీడీఓ హామీ ఇచ్చినట్లు నాయకులు తెలిపారు. హామీని అమలు చేయకపోతే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు రవి యాదవ్, ఎస్ఎఫ్ఐ కార్యదర్శి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పోషణ లోపం లేని సమాజాన్ని స్థాపిద్దాం

### అంగన్‌వాడీ కేంద్రాలను బలోపేతం చేయాలి:

### కార్పొరేటర్ మునిగడప పద్మ



**కొత్తగూడెం, అక్టోబర్ 8 (తెలంగాణ వాణి ప్రతినిధి)**
లపోషణ లోపం లేని సమాజాన్ని నిర్మించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని 16వ డివిజన్ కార్పొరేటర్ మునిగడప పద్మ అన్నారు. పోషణ అభియాన్--పోషణ మాసోత్సవాల్లో భాగంగా రామవరం అంగన్‌వాడీ సెక్టార్ ఆధ్వర్యంలో గురువారం రామవరంలో పోషణ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మునిగడప పద్మ, సూపర్‌వైజర్ పార్వతి మాట్లాడుతూ చిన్నారులు, గర్భిణులు, బాలింతలకు పౌష్టికాహారం అందించడంలో అంగన్‌వాడీ కేంద్రాల పాత్ర కీలకమన్నారు. తక్కువ ఖర్చుతో పోషక విలువలున్న ఆహారాన్ని అందించడమే అంగన్‌వాడీల లక్ష్యమని తెలిపారు. అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు వివిధ రకాల పోషకాహారాలను తయారు చేసి ప్రదర్శించి తల్లులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు కూరపాటి సుధాకర్, ఆకునూరి సుప్రియ, ఎర్రబెల్లి శంకర్, కంచర్ల హిమశ్రీ, బానోత్ స్వప్న నాయక్, అంగన్‌వాడీ టీచర్లు ఎన్. సరోజ, భూక్యా దేవి, నీలవేణి, షహనాజ్ బేగం, జ్యోతి, రమాదేవి, అలివేలు, రాధిక, రజిత, పద్మతో పాటు ఆయాలు, తల్లులు, పిల్లలు పాల్గొన్నారు.

## ఓట్లు తొలగించి ప్రజలను భయాందోళనకు గురిచేస్తున్న బీజేపీ

### కొత్వాల శ్రీనివాస్



**పాల్వంచ, అక్టోబర్ 8 (తెలంగాణ వాణి)**
ఓట్లను తొలగించి కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం దేశ ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తోందని రాష్ట్ర మార్క్‌ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు విమర్శించారు. ఎస్ఐఆర్ ప్రక్రియను నిలిపివేయాలని, కేంద్ర ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్‌ను బర్తరఫ్ చేయాలని, తొలగించిన ఓట్లను పునరుద్ధరించాలని, రాహుల్ గాంధీపై దాడిని ఖండిస్తూ కాంగ్రెస్, సీపీఐ, సీపీఎం, సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ, మాస్‌లైన్ తదితర మిత్రపక్షాలు, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో బుధవారం కొత్తగూడెంలో ఓల్డ్ డిపో నుంచి రైల్వే స్టేషన్ వరకు ప్రజాస్వామ్య పరిరక్షణ పాదయాత్ర, అనంతరం బహిరంగ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ ఎస్ఐఆర్ పేరుతో బీజేపీయేతర పార్టీల ఓట్లు తొలగించి మళ్లీ గద్దెనెక్కాలని బీజేపీ కుటిల యత్నాలు చేస్తోందని, దీనిపై ఆందోళన చేస్తున్న ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, ఎంపీలు ప్రియాంక గాంధీ, రామసహాయం రఘురాం రెడ్డిలపై దాడి అమానుషమని, ఎన్నికల కమిషనర్‌ను తొలగించే వరకు పోరాటం ఆగదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షురాలు తోట దేవి ప్రసన్న, వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.



## రాకేష్ రెడ్డి గెలుపు రాష్ట్రానికి మలుపు: బండారి

**కొత్తగూడెం, అక్టోబర్ 8 (తెలంగాణ వాణి ప్రతినిధి)**
త్వరలో జరగనున్న వరంగల్--నల్గొండ--ఖమ్మం పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల కోసం ఓటరు నమోదు కార్యక్రమాన్ని బీఆర్ఎస్ నాయకులు చేపట్టారు. రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర, పార్టీ ఇన్‌చార్జిల ఆదేశాల మేరకు 56వ డివిజన్‌లో మాజీ కౌన్సిలర్ రుక్మాంగదర్ బండారి ఆధ్వర్యంలో పట్టభద్రుల నుంచి ఓటరు నమోదు దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా బండారి మాట్లాడుతూ విద్యారంగం, నిరుద్యోగులు, ఉద్యోగులు, ఉపాధ్యాయుల సమస్యలపై రాకేష్ రెడ్డి పోరాడుతున్నారని పేర్కొన్నారు. కార్యక్రమంలో పందిరాజు, అన్నబోయిన తిరుపతి, భాస్కర్, నరేందర్, మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

## కొత్తగూడెంలో తొమ్మిది రోజుల పాటు ఘనంగా బతుకమ్మ సంబరాలు

### రేపటి నుంచి 18 వరకు డా. జీఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వేడుకలు

**కొత్తగూడెం, అక్టోబర్ 8 (తెలంగాణ వాణి ప్రతినిధి)**



తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను కొత్తగూడెంలో తొమ్మిది రోజుల పాటు ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. డా. జీఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రేపటి నుంచి 18వ తేదీ వరకు ప్రతిరోజూ సాయంత్రం 6 గంటల నుంచి హెచ్‌పీ గ్యాస్ గోడౌన్ లైన్ విద్యానగర్ కాలనీలోని జనసేన పార్టీ జిల్లా కార్యాలయంలో బతుకమ్మ సంబరాలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. గత ఐదేళ్లుగా కొత్తగూడెం నియోజకవర్గంలో బతుకమ్మ వేడుకలను నిర్వహిస్తున్నామని, ఈ ఏడాది మరింత విస్తృతంగా కార్యక్రమాలను చేపడుతున్నామని పేర్కొన్నారు. డా. జీఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు, జనసేన పార్టీ తెలంగాణ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ, వరంగల్--ఖమ్మం--నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి డా. గడల శ్రీనివాసరావు వేడుకల్లో పాల్గొననున్నారు. వేడుకల్లో భాగంగా ప్రతిరోజూ అత్యుత్తమంగా అలంకరించిన బతుకమ్మకు పట్టుచీరను ప్రథమ బహుమతిగా అందించనున్నారు. మరో నలుగురు మహిళలకు ప్రోత్సాహక బహుమతులు ఇవ్వనున్నారు. బతుకమ్మ తెలంగాణ ఆడపడుచుల ఆత్మగౌరవం, ఐక్యతకు ప్రతీకగా నిలుస్తుందని నిర్వాహకులు పేర్కొన్నారు. కొత్తగూడెం నియోజకవర్గంతో పాటు పరిసర ప్రాంతాల మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని బతుకమ్మ సంబరాలను విజయవంతం చేయాలని కోరారు.

# పెరట్లోనే అద్భుతం

### టేకులపల్లి మండలంలోనే తొలిసారిగా ద్రాక్ష సాగు చేసి వినోద్ కుమార్ రికార్డు!





టేకులపల్లి, అక్టోబర్ 08 (తెలంగాణ వాణి)
తెలంగాణ వ్యాప్తంగా చూస్తే ద్రాక్ష తోటలు ప్రధానంగా మేడ్చల్-మల్కాజ్‌గిరి, సిద్దిపేట, రంగారెడ్డి మరియు జయశంకర్ భూపాలపల్లి జిల్లాల్లో మాత్రమే కేంద్రీకృతమై ఉన్నాయి అనుకుంటారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టేకులపల్లి మండల చరిత్రలోనే తొలిసారిగా ఇంటి పెరట్లోనే ద్రాక్ష పంటను దిగ్విజయంగా పండించి సరికొత్త రికార్డు సృష్టించారు కోయగూడెం గ్రామ పంచాయతీ పరిధిలోని హనుమతండాకు చెందిన బానోత్ వినోద్ కుమార్. వాణిజ్యపరంగా తోటలు వేయకుండానే, కేవలం తన ఇంటి పెరటి ఆవరణలోనే చెట్టు వేసి ఇంటి పైన పందిరి ఏర్పాటు చేసి ఆయన నల్ల ద్రాక్ష రకాన్ని నాటారు.సరైన యాజమాన్య పద్ధతులు,క్రమంతప్పకుండా సంరక్షణ చర్యలు చేపట్టడంతో ఆ పందిరి నిండా నల్ల ద్రాక్ష గుత్తులు సమృద్ధిగా కాసాయి.టేకులపల్లి మండలంలో ఇప్పటివరకు ఎవరూ కూడా ద్రాక్ష సాగు చేసిన ఆధారాలు,సమాచారం లేకపోవడంతో వినోద్ కుమార్ చేపట్టిన ఈ ప్రయోగం స్థానికంగా పెద్ద ఎత్తున చర్చనీయాంశంగా మారింది.ఇప్పటికే మొదటి కోత దిగ్విజయంగా పూర్తి కాగా,ప్రస్తుతం రెండో కోత కూడా ఊహించిన దానికంటే అత్యంత సమృద్ధిగా,నాణ్యమైన గుత్తులతో దిగుబడిని ఇస్తోంది.పందిరి కింద దట్టమైన ఆకుల నడుమ ద్రాక్ష గుత్తులు వేలాడుతున్న తీరును చూసి గ్రామస్థులతో పాటు చుట్టుపక్కల ప్రజలు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు.తక్కువ స్థలంలో,ఇంటి పెరట్లోనే మోడల్‌గా ద్రాక్ష సాగు చేసి చూపించిన వినోద్ కుమార్ కృషిని మండల ప్రజలు విశేషంగా కొనియాడుతున్నారు.ఈ విజయం తోటి రైతులకు,పెరటి తోటల పెంపకందారులకు ఎంతో స్ఫూర్తిదాయకంగా నిలుస్తోంది. టేకులపల్లి మండల వాతావరణం,నేల స్వభావం ద్రాక్ష సాగుకు అనుకూలిస్తాయో లేదో తెలుసుకోవడానికి ఉద్యానవన(హార్టికల్చర్),వ్యవసాయ శాఖ అధికారులు ఈ పంటను



పరిశీలించి క్షేత్రస్థాయి పరిశోధనలు చేయాలని గ్రామస్థులు కోరుతున్నారు.సరైన యాజమాన్య పద్ధతులు,అవసరమైన సూచనలు అందిస్తే మండలంలోని ఇతర రైతులు కూడా ద్రాక్ష సాగువైపు మొగ్గు చూపి ఆర్థికంగా స్థిరపడే అవకాశం ఉందని అభిప్రాయపడుతున్నారు.

### .రైతు సోదరులకు వినోద్ కుమార్ సందేశం:

"మన నేలల్లో ద్రాక్ష పండదు అనుకోవడం పొరపాటు.ప్రయోగాత్మకంగా నా ఇంటి పెరట్లో వేసిన నల్ల ద్రాక్ష పంట ఎంతో అద్భుతమైన దిగుబడిని ఇచ్చింది.రైతులు కేవలం సంప్రదాయ పంటలకే పరిమితం కాకుండా,కొత్త రకం ఉద్యాన పంటల వైపు దృష్టి సారించాలి.తక్కువ విస్తీర్ణంలో సరైన నీటి పారుదల,సేంద్రియ ఎరువులు మరియు క్రమశిక్షణతో కూడిన సంరక్షణ పాటిస్తే ద్రాక్ష సాగులో మంచి లాభాలు సాధించవచ్చు.ఇతర రైతులకు ఈ సాగుపై అవసరమైన అవగాహన,సలహాలు అందించడానికి నేను ఎప్పుడూ సిద్ధంగా ఉంటాను."

---వినోద్ కుమార్ (హనుమాన్ తండా)

### ఏవో అన్నపూర్ణ సందేశం:

"వినోద్ కుమార్ పెరట్లో పండించిన ద్రాక్ష దిగుబడి ఎంతో అభినందనీయం.మన మండలంలో ఉద్యాన పంటలకు మంచి అవకాశాలు ఉన్నాయని ఇది నిరూపించింది.తోటి రైతులు కూడా కేవలం సంప్రదాయ పంటలపైనే ఆధారపడకుండా లాభదాయకమైన వాణిజ్య,ఉద్యాన పంటల వైపు దృష్టి సారించాలి.ఈ ద్రాక్ష పంటను క్షేత్రస్థాయిలో పరిశీలించి,ఇతర రైతులకు సాంకేతిక సూచనలు,అవసరమైన ప్రోత్సాహం అందిస్తాం."

**--- అన్నపూర్ణ, ఏవో (టేకులపల్లి)**

TELANGANA VANI TELUGU DAILY
R N I No. APTEL/2012/53127
తెలంగాణ వాణి
తెలుగు దినపత్రిక



## ప్రభుత్వ భూమిలో అక్రమ ప్రవేశాలపై ఫిర్యాదు

### సర్వే నంబర్ 896లో ఆక్రమణలకు అడ్డుకట్ట వేయాలని రెవెన్యూ అధికారులకు వినతి.



**కూకట్‌పల్లి, అక్టోబర్ 08 (తెలంగాణ వాణి)**
కూకట్‌పల్లి మండలం పరిధిలోని ప్రభుత్వ భూమి, ఎఫ్‌టీఎల్ ఓపెన్ ల్యాండ్‌లో కొందరు గుర్తుతెలియని వ్యక్తులు అక్రమంగా ప్రవేశిస్తున్నారంటూ రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు అందింది. మైసమ్మ చెరువు, రాజీవ్‌గాంధీ నగర్, అల్లాపూర్ డివిజన్, మూసాపేట్ సర్కిల్ నంబర్ 53, కూకట్‌పల్లి గ్రామం, మండలం పరిధిలోని సర్వే నంబర్ 896లో ఉన్న ప్రభుత్వ భూమి, ఎఫ్‌టీఎల్ ఓపెన్ ల్యాండ్‌లో అక్రమ ప్రవేశాలు జరుగుతున్నాయని ఫిర్యాదులో పేర్కొన్నారు.
ఈ విషయంపై 28 సెప్టెంబర్ 2026న కూకట్‌పల్లి మండల రెవెన్యూ అధికారికి లిఖితపూర్వకంగా వినతిపత్రం సమర్పించినట్లు తెలుస్తోంది. సంబంధిత భూమికి సంబంధించిన ఫొటోలు, హెచ్‌ఎండీఏ ప్లాన్ కాపీలను కూడా అధికారుల పరిశీలన కోసం అందజేసినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. ప్రభుత్వ భూములను పరిరక్షించడంతో పాటు, సర్వే నంబర్ 896లో జరుగుతున్నట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న అక్రమ ప్రవేశాలపై క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టి, వాస్తవాలను నిర్ధారించాలని కోరారు. ప్రభుత్వ భూమి ఆక్రమణకు గురికాకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఇక ఈ ఫిర్యాదుపై రెవెన్యూ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకుంటారు? సర్వే నంబర్ 896లోని భూమి వాస్తవంగా ఏ కేటగిరీకి చెందింది? ఎఫ్‌టీఎల్ పరిధి ఎంతవరకు ఉంది? అక్కడ అక్రమ ప్రవేశాలు జరిగాయా లేదా? అనే అంశాలపై అధికారిక విచారణలో స్పష్టత రావాల్సి ఉంది. ప్రభుత్వ భూముల పరిరక్షణ విషయంలో అధికారులు స్పందించి, భూమి స్థితిగతులను బహిరంగంగా వెల్లడించాలనే డిమాండ్ వినిపిస్తోంది.

## వాగేశ్వరిలో ఘనంగా ఎసెంట్రా టెక్ ఫెస్ట్

### పంప్‌హౌస్‌ను సందర్శించిన ఇంజినీరింగ్ విద్యార్థులు





**తిమ్మాపూర్, అక్టోబర్ 8 (తెలంగాణ వాణి ప్రతినిధి)**
తిమ్మాపూర్ మండలం వాగేశ్వరి కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్‌లో ఈఈఈ విభాగం ఆధ్వర్యంలో నంది పంప్‌హౌస్ ఇండస్ట్రియల్ విజిట్, ఈసీఈ విభాగం ఆధ్వర్యంలో జాతీయ స్థాయి సాంకేతిక సదస్సు ఎసెంట్రా--2కె26 ఘనంగా నిర్వహించారు. అక్టోబర్ 6 నుంచి 8 వరకు జరిగిన టెక్‌ఫెస్ట్‌లో టెక్నికల్ క్విజ్, బ్లైండ్ ఇంజినీర్, పోస్టర్, ప్రాజెక్టుల ప్రదర్శన పోటీల్లో వివిధ కళాశాలల విద్యార్థులు పాల్గొన్నారు. విజేతలకు బహుమతులు అందజేశారు. నంది పంప్‌హౌస్ సందర్శనలో విద్యార్థులు విద్యుత్, మోటార్లు, పంపింగ్, నియంత్రణ వ్యవస్థల పనితీరును ప్రత్యక్షంగా పరిశీలించారు. కార్యక్రమంలో కళాశాల జనరల్ సెక్రటరీ డాక్టర్ జి. శ్రీనివాస్ రెడ్డి, జాయింట్ సెక్రటరీ డాక్టర్ డి. శ్రీనివాస్ రెడ్డి, సొసైటీ సభ్యులు విశ్వనాథ్ వినోద్, సి. హెచ్. ప్రకాష్ రెడ్డి, డైరెక్టర్లు, ప్రిన్సిపాల్ డాక్టర్ సి. హెచ్. శ్రీనివాస్, ఈసీఈ విభాగాధిపతి డాక్టర్ ఏ. వెంకట రెడ్డి, ఈఈఈ విభాగాధిపతి డాక్టర్ కె. చంద్రమౌళి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రత్యేక అవసరాలు గల పిల్లల తల్లిదండ్రులకు అవగాహన సమావేశం




**మెదక్, అక్టోబర్ 8 (తెలంగాణ వాణి ప్రతినిధి)**
మెదక్‌లోని శ్రీ సాయి బాలాజీ గార్డెన్స్‌లో ప్రత్యేక అవసరాలు గల పిల్లల తల్లిదండ్రుల అవగాహన సమావేశం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు ప్రభుత్వం పలు రకాల సదుపాయాలు, ఉపకరణాలు, అలవెన్సులు అందిస్తోందన్నారు. జిల్లాలోని 21 భవిత కేంద్రాల్లో 194 మంది పిల్లలు విద్యనభ్యసిస్తున్నారని, భవిత కేంద్రాలకు రాలేని 63 మంది పిల్లలకు హోమ్ బేస్డ్ ఎడ్యుకేషన్ ద్వారా విద్య అందిస్తున్నట్లు తెలిపారు. ఇప్పటివరకు 46 మంది పిల్లలను సాధారణ పాఠశాలల్లోకి తీసుకొచ్చినట్లు పేర్కొన్నారు. భవిత కేంద్రాల నిర్వహణకు ప్రభుత్వం రూ. 1.06 కోట్లు మంజూరు చేసిందన్నారు. కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి రాజు, ఏఎంఓ సుదర్శన్ మూర్తి, ఐఈ అండ్ సీఏంఓ రాజు, ఏఎస్ఓ నవీన్, మురళీమోహన్, మెదక్ ఎంఈఓ శంకర్, ప్రత్యేక విద్యా ఉపాధ్యాయులు, ఐఈఆర్‌పీలు, విద్యాశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## మాల్ తుమ్మెద హైస్కూల్ విద్యార్థులకు వేప మొక్కల పంపిణీ



**నాగిరెడ్డిపేట , అక్టోబర్ 8:(తెలంగాణ వాణి ప్రతినిధి )**
వన్యప్రాణి సంరక్షణ వారోత్సవాలలో భాగంగా మాల్ తుమ్మెద గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బుధవారం అటవీ శాఖ ఆధ్వర్యంలో మొక్కల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాల విద్యార్థులందరికీ ఒక్కొక్కరికి రెండు చొప్పున వేప మొక్కలను అందజేశారు. పర్యావరణ పరిరక్షణ, వన్యప్రాణుల సంరక్షణ ఆవశ్యకతపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డీఆర్వో రాఘవేంద్రరావు, మాల్ తుమ్మెద సర్పంచ్ హాజరయ్యారు. ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ వాసు దేవ్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది.

## క్షయ వ్యాధి నిర్మూలనకు సమష్టిగా కృషి చేయాలి

### 2030 నాటికి టీబీ రహిత భారత్ సాధనే లక్ష్యం: డీఆర్వో అంబదాస్ రాజేశ్వర్

**మెదక్, అక్టోబర్ 8 (తెలంగాణ వాణి ప్రతినిధి)**
2030 నాటికి దేశాన్ని క్షయ వ్యాధి రహితంగా మార్చేందుకు ప్రతి ఒక్కరూ సమష్టిగా కృషి చేయాలని జిల్లా రెవెన్యూ అధికారి అంబదాస్ రాజేశ్వర్ పిలుపునిచ్చారు. మెదక్ సమీకృత జిల్లా కార్యాలయాల సమావేశ మందిరంలో నిర్వహించిన టీబీ ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. క్షయ వ్యాధిపై గ్రామ, మండల స్థాయిలో విస్తృత అవగాహన కల్పించడంతో పాటు అనుమానితులకు వైద్య పరీక్షలు నిర్వహించాలని సూచించారు. జిల్లాలో ఇప్పటికే 13 టీబీ ముక్త్ గ్రామ పంచాయతీలను గుర్తించినట్లు తెలిపారు. ప్రస్తుతం జిల్లాలో 215 యాక్టివ్ టీబీ కేసులు ఉన్నాయని, బాధితులకు ఇంటి వద్దకే మందులు, వైద్య సేవలు అందిస్తున్నట్లు చెప్పారు. నిక్షయ్ పోషణ యోజన కింద రోగులకు నెలకు రూ. 1,000 పోషణ భత్యం అందిస్తున్నట్లు తెలిపారు. టీబీ రోగులను దూరం పెట్టకుండా



మానసిక ధైర్యం కల్పించాలని, నిక్షయ్ మిత్ర కార్యక్రమం ద్వారా రోగులను దత్తత తీసుకుని పోషకాహారం అందించాలని సూచించారు. గ్రామస్థాయిలో సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎంలు సమన్వయంతో పనిచేయాలని కోరారు. అనంతరం అధికారులు, ప్రజాప్రతినిధులు, సిబ్బంది టీబీ నిర్మూలనకు కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు, సర్పంచులు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, ఎన్‌సీసీ, మై భారత్ క్యాడెట్లు, వైద్య సిబ్బంది, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## పొలాల బాట పట్టండి మంత్రి గారు

**రైతుల సమస్యలపై బీఆర్‌ఎస్ ఆధ్వర్యంలో ధర్నా**
**చిగురుమామిడి, అక్టోబర్ 8 (తెలంగాణ వాణి విలేకరి)**
రైతుల సమస్యలను పరిష్కరించేందుకు పల్లెబాట కాకుండా పొలాల బాట పట్టాలని బీఆర్ఎస్ నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. చిగురుమామిడి మండల కేంద్రంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మామిడి అంజయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన ధర్నాలో ముఖ్యఅతిథిగా వైస్ ఎంపీపీ బేతి రాజు రెడ్డి పాల్గొన్నారు. మాజీ ఎమ్మెల్యే ఒడితల సతీష్‌కుమార్ ఆదేశాల మేరకు కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రైతులకు 24 గంటల నాణ్యమైన విద్యుత్ అందిస్తామని హామీ ఇచ్చి, ప్రస్తుతం సరైన విద్యుత్ సరఫరా చేయడం లేదని ఆరోపించారు. ఎరువుల కోసం రైతులు క్యూలైన్లలో నిలబడాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. రైతుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు.



కార్యక్రమంలో ఒంటల కిషన్‌రెడ్డి, పెసర రాజేశం, సన్నిల వెంకటేశం, బెజ్జంకి రాంబాబు, సర్వర్ పాషా, రామోజీ కృష్ణమాచారి, గీట్ల తిరుపతిరెడ్డి, యల్ల జనార్దన్‌రెడ్డి, ముసుకుల కృష్ణారెడ్డి, మేకల బొందయ్య, మూసాపూర్ శీను, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్‌ఎస్ కార్యకర్త సాయిలుకు పద్మా దేవేందర్ రెడ్డి నివాళి



**మెదక్, అక్టోబర్ 8 (తెలంగాణ వాణి ప్రతినిధి):**
మెదక్ మండలం పేరూరు గ్రామానికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త సాయిలు అనారోగ్యంతో మృతి చెందగా, మాజీ డిప్యూటీ స్పీకర్ ఎం. పద్మా దేవేందర్ రెడ్డి గురువారం ఆయన పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం అంత్యక్రియల్లో పాల్గొని కుటుంబ సభ్యులను పరామర్శించి, మనోధైర్యం కల్పించారు. సాయిలు మృతి బాధాకరమని పేర్కొంటూ కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయం అందజేశారు. వీరి వెంటమెదక్ మండల పార్టీ అధ్యక్షులు అంజాగౌడ్, మాజీ ఎంపీపీ కిష్టయ్య, మాజీ ఎంపీటీసీ యాదగిరి, నాయకులు రామచంద్రారెడ్డి, శ్రీధర్ రెడ్డి, షాకీర్, యాదగౌడ్, ఏగొండ తదితరులు పాల్గొన్నారు.

## నిబంధనలకు విరుద్ధంగా ఇసుక రవాణా.. ముగ్గురిపై కేసు



**రాజాపేట, అక్టోబర్ 8 (తెలంగాణ వాణి విలేఖరి)**
నిబంధనలకు విరుద్ధంగా ఇసుక రవాణా చేస్తున్న ముగ్గురిపై రాజాపేట పోలీసులు కేసు నమోదు చేసి మూడు ట్రాక్టర్లను సీజ్ చేశారు. రేణికుంటకు చెందిన జాలపు సూర్య భగవాన్‌రెడ్డి, గౌడ శ్రీకాంత్, బూరుగు శ్రీధర్‌రెడ్డిలు ట్రాక్టర్లతో ఇసుక తరలిస్తుండగా ఎస్సై తక్యుద్దీన్ ఆధ్వర్యంలో పోలీసులు పట్టుకున్నారు. ఇసుక రవాణాకు ప్రతి బుధవారం అవసరమైన పత్రాలు సమర్పించి, తహసీల్దార్ అనుమతి పొందాలని ఎస్సై తెలిపారు. నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## ప్రభుత్వ పాఠశాల స్థలంలో విగ్రహం ఏర్పాటుపై ఫిర్యాదు



**శేరిలింగంపల్లి, అక్టోబర్ 8 (తెలంగాణ వాణి విలేకరి)**
సురభి కాలనీలోని ప్రభుత్వ పాఠశాలకు చెందిన స్థలంలో విగ్రహం ఏర్పాటు చేస్తున్న అంశంపై రవి యాదవ్ అధికారులు ఫిర్యాదు చేశారు. సైబరాబాద్ మున్సిపల్ జోనల్ కమిషనర్ నారాయణ అమిత్, శేరిలింగంపల్లి తహసీల్దార్ మహిపాల్ రెడ్డి, ఎంఈఓ వెంకటయ్యలను కలిసి వేర్వేరుగా ఫిర్యాదు లేఖలు అందజేశారు. ప్రభుత్వ పాఠశాల స్థలంలో విగ్రహం ఏర్పాటుకు అనుమతులు ఉన్నాయా, ఏ శాఖ అనుమతి ఇచ్చిందో పరిశీలించాలని కోరారు. స్థలాన్ని పరిశీలించి భూమి రికార్డులు, ప్రభుత్వ ఉత్తర్వులు, అనుమతులను తనిఖీ చేయాలని డిమాండ్ చేశారు. నిబంధనలకు విరుద్ధంగా ఏర్పాటు చేస్తున్నట్లు తేలితే వెంటనే నిలిపివేయాలని రవి యాదవ్ కోరారు.





## పంటల సస్యరక్షణపై రైతులకు అవగాహన

**డిండి, అక్టోబర్ 8 (తెలంగాణ వాణి ప్రతినిధి)**
డిండి రైతు వేదికలో పత్తి, వరి పంటల్లో సస్యరక్షణ చర్యలపై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కేవీకే శాస్త్రవేత్త డాక్టర్ రాములమ్మ పంటల్లో కనిపిస్తున్న పురుగులు, తెగుళ్ల నివారణ, పురుగు మందుల ఎంపిక, పిచికారీ విధానాలపై సూచనలు ఇచ్చారు. వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని పంటల వైవిధ్యీకరణ చేపట్టాలని సూచించారు. అనంతరం పత్తి, వరి పంటలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, సర్పంచులు, రైతులు, కేవీకే శాస్త్రవేత్తలు పాల్గొన్నా

## తిప్పారంలో కాంగ్రెస్ నూతన కమిటీ ఎన్నిక



**సిద్దిపేట, అక్టోబర్ 8 (తెలంగాణ వాణి ప్రతినిధి)**
తిప్పారం గ్రామంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కందూరి అయిలయ్య ఆధ్వర్యంలో నూతన కాంగ్రెస్ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గ్రామ అధ్యక్షుడిగా బుర్ర నవీన్, ఉపాధ్యక్షుడిగా బోగి కనకయ్య, ప్రధాన కార్యదర్శిగా నేరెళ్ల నాగరాజ్, యూత్ అధ్యక్షుడిగా ముద్దపురం కర్ణాకర్, బీసీ సెల్ అధ్యక్షుడిగా గడ్డం శ్రీనివాస్, ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా తుడుము కనకరాజు, మహిళా అధ్యక్షురాలిగా కోరే లావణ్య ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా కందూరి అయిలయ్య మాట్లాడుతూ నాయకులు సమన్వయంతో పార్టీ బలోపేతానికి కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఉమ్మడి కొండపాక మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, కర్రోళ్ల ప్రవీణ్, రాగం వెంకట్, నరసింహ చారి, కొంగూరి కిష్టారెడ్డి, గడ్డం నరసింహులు, ముద్దాపురం యాదగిరి, మంగోల్ గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు పోచబోయిన రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## సౌత్ ఇండియా షాపింగ్ మాల్ 40వ స్టోర్ ప్రారంభం

### నటి వైష్ణవి చైతన్య చేతుల మీదుగా శుభారంభం



**శేరిలింగంపల్లి, అక్టోబర్ 8 (తెలంగాణ వాణి విలేకరి):**
మియాపూర్--బాచుపల్లి రోడ్డులో సౌత్ ఇండియా షాపింగ్ మాల్ 40వ స్టోర్‌ను ప్రముఖ నటి వైష్ణవి చైతన్య గురువారం జ్యోతి ప్రజ్వలన, రిబ్బన్ కటింగ్‌తో ప్రారంభించారు. దసరా, దీపావళి, వివాహ వేడుకలను దృష్టిలో ఉంచుకుని మహిళలు, పురుషులు, చిన్నారులకు సంప్రదాయ, ఆధునిక వస్త్రాల ప్రత్యేక కలెక్షన్లను అందుబాటులో ఉంచినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా వైష్ణవి చైతన్య మాట్లాడుతూ బాచుపల్లిలో సౌత్ ఇండియా షాపింగ్ మాల్ 40వ స్టోర్‌ను తన చేతుల మీదుగా ప్రారంభించడం ఆనందంగా ఉందన్నారు. కార్యక్రమంలో సంస్థ చైర్‌పర్సన్, హోల్‌టైమ్ డైరెక్టర్ పొట్టి వెంకటేశ్వర్లు, మేనేజింగ్ డైరెక్టర్ శీర్ణ రాజమౌళి, హోల్‌టైమ్ డైరెక్టర్ తిరువీధుల ప్రసాదరావు తదితరులు పాల్గొన్నారు. షాపింగ్ ప్రియులు పెద్ద సంఖ్యలో హాజరై నూతన స్టోర్‌కు అభినందనలు తెలిపారు.

## అభివృద్ధి పనుల్లో వేగం పెంచాలి

### అధికారులకు ఎమ్మెల్యే కవ్వంపల్లి ఆదేశం



**తిమ్మాపూర్, అక్టోబర్ 8 (తెలంగాణ వాణి ప్రతినిధి):**
మానకొండూరు నియోజకవర్గంలో పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులను వేగవంతం చేసి నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అధికారులను ఆదేశించారు. ఎల్ఎండీ కాలనీలోని ప్రజాభవన్‌లో గురువారం వివిధ శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఇందిరమ్మ ఇళ్లు, పంచాయతీరాజ్ రోడ్లు, అంగన్‌వాడీ, గ్రామపంచాయతీ భవనాల నిర్మాణాలను త్వరగా పూర్తి చేయాలని సూచించారు. పనుల్లో జాప్యం చేసే కాంట్రాక్టర్లపై నిబంధనల మేరకు చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ ఇళ్ల సమీక్ష లో సిరిసిల్ల జిల్లా ముఖ్య కార్య నిర్వహణ అధికారి డి వెంకట మాధవరెడ్డి ఎంపీడీవోలు,హౌసింగ్ డీఈలు, ఏఈలు, పంచాయతీరాజ్ సమీక్షలో పర్యవేక్షక ఇంజనీర్ ఎంఏ రెహమాన్, ఈఈ, డిఈఈ , ఏఇ లు తదితరులు పాల్గొన్నారు.

## పాత డిగ్రీ కళాశాల భవనాన్ని విద్యార్థుల కోసం వినియోగించాలి

### బీఆర్‌ఎస్‌వీ నాయకుల వినతి





**జమ్మికుంట, అక్టోబర్ 8 (తెలంగాణ వాణి ప్రతినిధి)**
జమ్మికుంట పట్టణంలోని పాత డిగ్రీ కళాశాల భవనాన్ని విద్యార్థుల అవసరాలకు వినియోగించాలని కోరుతూ బీఆర్ఎస్వీ నాయకులు గురువారం ఎంఈఓ, తహసీల్దార్‌లకు వినతిపత్రాలు అందజేశారు. ఆరేళ్లకు పైగా ఖాళీగా ఉన్న ప్రభుత్వ భవనాన్ని గురుకులం, రెసిడెన్షియల్ పాఠశాల లేదా విద్యార్థుల హాస్టల్‌గా వినియోగిస్తే ప్రైవేట్ భవనాలకు చెల్లిస్తున్న భారీ అద్దెలను ఆదా చేయవచ్చని తెలిపారు. అలాగే జమ్మికుంట జడ్పీహెచ్ఎస్ బాలుర పాత భవనం శిథిలావస్థకు చేరినందున దానిని తొలగించి అదే స్థలంలో విద్యార్థుల కోసం హాస్టల్ నిర్మించాలని కోరారు. విద్యార్థుల భద్రత, విద్యా వసతులపై అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్వీ పట్టణ అధ్యక్షులు కొమ్ము నరేష్, నాయకులు జీవాజీ అనిల్, పాతకాల అజయ్, బండారి ప్రశాంత్, ఎండీ అబ్రార్, రాజు, మహేష్, కౌశిక్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.ఖ

## నవరాత్రి ఉత్సవాలకు నగునూరు సిద్ధం

### 8 కిలోల బంగారంతో అమ్మవారి కవచం..

### భక్తుల భాగస్వామ్యానికి పిలుపు

**కరీంనగర్ టౌన్, అక్టోబర్ 8 (తెలంగాణ వాణి ప్రతినిధి)**
నగునూరు శ్రీ పరివార సమేత శ్రీ దుర్గా భవాని దేవాలయంలో అక్టోబర్ 10 నుంచి 21 వరకు నిర్వహించనున్న శరన్నవరాత్రి ఉత్సవాలకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. అమ్మవారి మూలవిరాట్టుకు 8 కిలోల బంగారంతో సంపూర్ణ కవచాలు తయారు చేయనున్నట్లు ఆలయ ఫౌండర్, వంశపారంపర్య చైర్మన్ వంగల లక్ష్మణ్ తెలిపారు. భక్తులు కనీసం గ్రాము బంగారమైనా సమర్పించి ఈ కార్యక్రమంలో భాగస్వాములు కావాలని కోరారు. గురువారం కరీంనగర్ ప్రకాశంగంజ్‌లోని శ్రీ వరసిద్ధి వినాయక ఆలయం నుంచి నగునూరు ఆలయం వరకు శోభాయాత్ర నిర్వహించనున్నారు. 12 నుంచి 20 వరకు వివిధ అలంకరణల్లో అమ్మవారు భక్తులకు దర్శనమివ్వనున్నారు. విజయదశమి రోజున శమీపూజ, రామ్‌లీల, 21న రథోత్సవం నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్యక్రమ వివరాలను ఆలయ ఫౌండర్ వంగల లక్ష్మణ్, శృంగేరి పీఠం చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ పీఏ మురళి వెల్లడించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని వారు కోరారు.

## డ్రగ్స్, సైబర్ నేరాలపై అవగాహన సదస్సు



**చిట్యాల, అక్టోబర్ 8 (తెలంగాణ వాణి ప్రతినిధి):**
చిట్యాల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో విద్యార్థులకు డ్రగ్స్, సైబర్ నేరాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఎస్సై పోచంపల్లి సతీష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్సై సతీష్ మాట్లాడుతూ విద్యార్థులు డ్రగ్స్, గంజాయి వంటి వ్యసనాలకు దూరంగా ఉండాలని సూచించారు. సైబర్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, ఓటీపీ, బ్యాంకు వివరాలను అపరిచితులకు వెల్లడించవద్దని తెలిపారు. మోసానికి గురైతే వెంటనే 1930కు ఫిర్యాదు చేయాలని సూచించారు. అనంతరం విద్యార్థులకు ఉచిత యూనిఫామ్‌లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు, ఎన్ఎస్ఎస్ ప్రతినిధులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## జూకల్ పాఠశాల విద్యార్థులకు స్పోర్ట్స్ డ్రెస్‌లు



**చిట్యాల, అక్టోబర్ 8 (తెలంగాణ వాణి ప్రతినిధి):**
మండలంలోని ఎంపీపీఎస్ జూకల్ ప్రాథమిక పాఠశాలలో ఎస్ఎస్‌సీ 1987--88 బ్యాచ్ పూర్వ విద్యార్థుల సహకారంతో విద్యార్థులకు స్పోర్ట్స్ డ్రెస్‌లు అందజేశారు. ప్రధానోపాధ్యాయురాలు దొడ్డ శ్రీలత అధ్యక్షతన కార్యక్రమం జరిగింది. పూర్వ విద్యార్థులు తాము చదువుకున్న పాఠశాల అభివృద్ధికి సహకరించడం అభినందనీయమని శ్రీలత అన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ ఎలగొండ సంధ్య, ఉపసర్పంచ్ అమీర్ సోహెల్, ఏపీసీ చైర్మన్ నిర్మల, దాతలు పోరెడ్డి సుదర్శన్ రెడ్డి, గోవికారి రవి, పంచిక భగవాన్ రెడ్డి మిత్రబృందం, హైస్కూల్ ప్రధానోపాధ్యాయుడు గిరగాని కృష్ణ, ఉపాధ్యాయులు కుర్ర సునీత, అనిల్ కుమార్, మౌనిక, శ్రీనివాస్, అంగన్‌వాడీ టీచర్ అరుణ, వార్డు సభ్యులు, తల్లిదండ్రులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## వరకట్న వేధింపుల కేసులో భర్త అరెస్ట్

### దివ్య ఆత్మహత్య కేసులో నరేష్‌కు రిమాండ్

**పెద్దపల్లి, అక్టోబర్ 8 (తెలంగాణ వాణి జిల్లా ప్రతినిధి)**
అంతర్గాం మండలం పెద్దంపేట గ్రామానికి చెందిన ఎలిగేటి దివ్య (24) మృతి కేసులో ఆమె భర్త ఎలిగేటి నరేష్‌ను పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. ఈ విషయాన్ని రామగుండం ఎస్ఐ జి. హరిశేఖర్ గురువారం వెల్లడించారు. పోలీసుల వివరాల ప్రకారం.. న్యూ పోరట్‌పల్లికి చెందిన నరేష్, దివ్య రెండున్నరేళ్ల క్రితం ప్రేమ వివాహం చేసుకున్నారు. కొంతకాలంగా భర్త వేధింపులకు గురవుతున్నట్లు దివ్య కుటుంబ సభ్యులు ఆరోపించారు. ఈ నెల 6న నరేష్ పెద్దంపేటకు వెళ్లి భార్యను తనతో పంపించాలని అత్తింటి వారితో గొడవపడినట్లు పోలీసులు తెలిపారు. అనంతరం దివ్య ఇంటి నుంచి బయటకు వెళ్లి బి-కార్నర్ రాజీవ్ రహదారి మీదుగా ఎన్‌టీపీసీ ప్లాంట్ వెనుకకు చేరుకుంది. అక్కడ లారీ ఢీకొనడంతో మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. దివ్య తల్లి మాణిక భీమమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన పోలీసులు, వరకట్న వేధింపుల ఆరోపణలపై నరేష్‌ను అరెస్ట్ చేశారు. గోదావరిఖని కోర్టులో హాజరుపరచగా న్యాయమూర్తి రిమాండ్ విధించినట్లు ఎస్ఐ తెలిపారు.

## మంగి తండాలో పోషణ మాసం ముగింపు



**దేవరకొండ, అక్టోబర్ 8 (తెలంగాణ వాణి ప్రతినిధి)**
దేవరకొండ మండలం కర్నాటిపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని మంగి తండాలో పోషణ మాసం ముగింపు కార్యక్రమం నిర్వహించారు. సూపర్‌వైజర్ నేనావత్ రాధా మాట్లాడుతూ ఆకుకూరలు, కూరగాయలు, చిరుధాన్యాలు తీసుకోవడం ద్వారా గర్భిణీలు, బాలింతలు, చిన్నారులు ఆరోగ్యంగా ఉంటారని అవగాహన కల్పించారు. కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు దర్జీ సరోజ, పద్మతో పాటు గ్రామస్తులు, తల్లులు, చిన్నారులు, గర్భిణీలు పాల్గొన్నారు.

## గీతంలో ఎన్‌సీసీ ర్యాంక్ ప్రదానోత్సవం

### క్రమశిక్షణ, నాయకత్వానికి ప్రతీకగా ఎన్‌సీసీ ర్యాంకులు



**పటాన్‌చెరు, అక్టోబర్ 8 (తెలంగాణ వాణి)**




నాయకత్వం, క్రమశిక్షణ, అంకితభావం, నిబద్ధతకు గుర్తింపుగా గీతం విద్యాసంస్థలో ఎన్‌సీసీ క్యాడెట్లకు ర్యాంకుల ప్రదానోత్సవాన్ని నిర్వహించారు. సంగారెడ్డిలోని హైదరాబాద్ 33 (టీ) బెటాలియన్ ఆధ్వర్యంలో గురువారం ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా పలువురు క్యాడెట్లు లాన్స్ కార్పొరల్, కార్పొరల్, సార్జెంట్, కంపెనీ సార్జెంట్ మేజర్, కంపెనీ క్వార్టర్ మాస్టర్ సార్జెంట్, జూనియర్ అండర్ ఆఫీసర్, సీనియర్ అండర్ ఆఫీసర్ ర్యాంకులకు పదోన్నతి పొందారు. నూతనంగా ర్యాంకులు పొందిన క్యాడెట్లను అభినందిస్తూ, అప్పగించిన బాధ్యతలను నిజాయితీ, గర్వం, క్రమశిక్షణతో నిర్వర్తించాలని నిర్వాహకులు సూచించారు. ఎన్‌సీసీ ర్యాంకులు విశ్వాసం, బాధ్యత, నాయకత్వం, సేవా భావానికి ప్రతీకలని పేర్కొంటూ, క్యాడెట్లు తమ తోటి విద్యార్థులకు ఆదర్శంగా నిలవాలని సూచించారు. నూతన బాధ్యతల్లో క్యాడెట్లు విజయవంతం కావాలని ఆకాంక్షిస్తూ కార్యక్రమాన్ని ముగించారు.

## సర్పంచులను పక్కనపెట్టి పార్టీ నేతలకు ప్రాధాన్యమా?

### ప్రభుత్వ కార్యక్రమాల్లో ప్రోటోకాల్ ఉల్లంఘనపై సర్పంచుల ఫోరం ఆగ్రహం



**శంకరపట్నం, అక్టోబర్ 8 (తెలంగాణ వాణి ప్రతినిధి)**
ప్రజల చేత ఎన్నికైన సర్పంచులను పక్కనపెట్టి ప్రభుత్వ కార్యక్రమాల్లో రాజకీయ పార్టీ నాయకులకు ప్రాధాన్యం ఇవ్వడం సరికాదని శంకరపట్నం మండల సర్పంచుల ఫోరం ఆగ్రహం వ్యక్తం చేసింది. ప్రభుత్వ కార్యక్రమాలను రాజకీయ వేదికలుగా మార్చవద్దని డిమాండ్ చేసింది. మండల కేంద్రంలో ఫోరం అధ్యక్షుడు కొయ్యడ పర్శరాములు ఆధ్వర్యంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. రైతు వేదికలో ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ఆధ్వర్యంలో జరిగిన ఇందిరమ్మ ఇళ్ల ప్రొసీడింగ్స్, సీఎం ఆర్ఎఫ్ చెక్కుల పంపిణీలో సర్పంచులను పక్కనపెట్టి కాంగ్రెస్ నాయకులతో పంపిణీ చేయించారని ఆరోపించారు. అధికారిక కార్యక్రమాల్లో ప్రోటోకాల్‌ను అధికారులు కచ్చితంగా అమలు చేయాలని కోరారు. ప్రోటోకాల్ పరిధిలో లేని వ్యక్తులకు ప్రభుత్వ కార్యక్రమాల్లో ప్రాధాన్యం కల్పించడం ఏమిటని ప్రశ్నించారు. రాజకీయ ఒత్తిళ్లకు అధికారులు తలొగ్గకుండా ఎన్నికైన ప్రజాప్రతినిధులకు తగిన గౌరవం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రోటోకాల్ ఉల్లంఘనలు కొనసాగితే సర్పం చుల ఫోరం ఆధ్వం ర్యంలో ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో సర్పంచులు గోదారి రాజేంద్రప్రసాద్, నేలవేణి మహేష్, కొయ్యడ రజిత, మోరె స్వరూప, పూదరి రాజు, నెదురు పవన్ తదితరులు పాల్గొన్నారు.



## అర్హులకు డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు కేటాయించాలి

### మండల పరిషత్ కార్యాలయం ఎదుట సీపీఐ ధర్నా

**మానకొండూర్, అక్టోబర్ 8 (తెలంగాణ వాణి)**
గన్నేరువరం మండల కేంద్రంలో నిర్మించిన డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను అర్హులైన పేదలకు వెంటనే కేటాయించాలని సీపీఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్ డిమాండ్ చేశారు. ఈ మేరకు సీపీఐ ఆధ్వర్యంలో మండల పరిషత్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అసంపూర్తిగా ఉన్న ఇళ్లను ప్రభుత్వం నిధులు కేటాయించి పూర్తి చేయాలని, నాసిరకం నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని కోరారు. అనంతరం మండల పరిషత్ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్ మహమ్మద్ రఫీకి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా కౌన్సిల్ సభ్యుడు కాంతల అంజిరెడ్డి, మండల కార్యదర్శి చొక్కాల శ్రీశైలం, సహాయ కార్యదర్శులు కూన మల్లయ్య, పిప్పల కనుకయ్యతో పాటు వివిధ గ్రామాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సర్వేను అడ్డుకున్న రైతుల అరెస్టు అప్రజాస్వామికం

### భారతీయ కిసాన్ సంఘ్ డివిజన్ ఇన్‌చార్జి కవ్వ వేణుగోపాల్ రెడ్డి

**హుస్నాబాద్, అక్టోబర్ 8 (తెలంగాణ వాణి ఆర్‌సీ):**



రైతులకు సమాచారం ఇవ్వకుండా విలువైన భూముల్లో కాలువ నిర్మాణానికి సర్వే నిర్వహించడం, అడ్డుకున్న రైతులను పోలీసులు అరెస్టు చేయడం అప్రజాస్వామికమని భారతీయ కిసాన్ సంఘ్ డివిజన్ ఇన్‌చార్జి కవ్వ వేణుగోపాల్ రెడ్డి విమర్శించారు. హుస్నాబాద్--కరీంనగర్ రహదారిలో పాల కేంద్రం సమీపంలోని భూముల్లో ఇరిగేషన్ అధికారులు సర్వే నిర్వహించడాన్ని రైతులు అడ్డుకున్నారని తెలిపారు. కాలువ నిర్మాణంతో సన్న, చిన్నకారు రైతులు తీవ్రంగా నష్టపోయే అవకాశం ఉన్నందున వెంటనే అలైన్‌మెంట్ మార్చాలని డిమాండ్ చేశారు. రైతుల భూములు, వాటిపై ఆధారపడిన కుటుంబాలను దృష్టిలో పెట్టుకుని మంత్రి పొన్నం ప్రభాకర్ సమస్యను పరిష్కరించాలని కోరారు. లేనిపక్షంలో రైతులతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.

## సొమ్ము దేవాలయాలది.. ప్రచారం ప్రభుత్వానిదా?

### బీజేపీ రాష్ట్ర మాజీ కార్యవర్గ సభ్యుడు కోమటిరెడ్డి రాంగోపాల్ రెడ్డి

**హుస్నాబాద్, అక్టోబర్ 8 (తెలంగాణ వాణి ఆర్‌సీ):**
హుస్నాబాద్ నియోజకవర్గంలోని దేవాలయాల అభివృద్ధికి



ఆలయాల నిధులను వినియోగిస్తూ, వాటిని ప్రభుత్వ నిధులుగా ప్రచారం చేసుకోవడం సరికాదని బీజేపీ రాష్ట్ర మాజీ కార్యవర్గ సభ్యుడు కోమటిరెడ్డి రాంగోపాల్ రెడ్డి విమర్శించారు. కొత్తకొండ వీరభద్రస్వామి ఆలయానికి రూ.3.80 కోట్లు, పొట్లపల్లి రాజరాజేశ్వరస్వామి ఆలయానికి రూ.1.50 కోట్లు, హుస్నాబాద్ రేణుక ఎల్లమ్మ ఆలయానికి రూ.85 లక్షలు మంజూరైనట్లు జరుగుతున్న ప్రచారంపై ఆయన ప్రశ్నలు లేవనెత్తారు. ఇవి ఆలయాల విరాళాలు, నిధుల నుంచి వినియోగిస్తున్న మొత్తాలైతే వాటిని ప్రభుత్వ నిధులుగా ప్రచారం చేయడం సమంజసం కాదన్నారు. కేవలం పరిపాలనా అనుమతులు ఇవ్వడాన్ని ప్రభుత్వం నిధులు మంజూరు చేసినట్లుగా ప్రచారం చేసుకోవడం సరికాదని రాంగోపాల్ రెడ్డి పేర్కొన్నారు. కొత్తకొండ ఆలయానికి రూ.3.80 కోట్ల పరిపాలనా అనుమతులు మంజూరైనట్లు తాజా నివేదికలు కూడా పేర్కొన్నాయి.

## పోషకాహార భద్రతతోనే ఆరోగ్య సమాజం

- మహిళలు, చిన్నారుల్లో పోషకాహారంపై అవగాహన పెంచాలి
- గూడెం యాదమ్మ మహిపాల్ రెడ్డి



**పటాన్‌చెరు, అక్టోబర్ 8 (తెలంగాణ వాణి)**
మహిళలు, చిన్నారుల్లో పోషకాహార లోపాన్ని నివారించి, సమతుల్య ఆహారంపై అవగాహన పెంపొందించినప్పుడే ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మించగలమని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి సతీమణి గూడెం యాదమ్మ మహిపాల్ రెడ్డి అన్నారు. పటాన్‌చెరు డివిజన్ పరిధిలోని పీవీ నరసింహారావు ఆడిటోరియంలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన పోషణ్ అభియాన్--పోషణ మాసం కార్యక్రమానికి ఆమె ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా చిన్నారులు, గర్భిణులు, బాలింతలకు అందుతున్న పోషకాహార, ఆరోగ్య సేవలను పరిశీలించారు. చిన్నారులతో అక్షరాభ్యాసం నిర్వహించడంతో పాటు గర్భిణులకు సామూహిక సీమంతాలు నిర్వహించారు. ఈ సందర్భంగా యాదమ్మ మాటా ్లడుతూ.. ఆరోగ్యకరమైన కుటుంబానికి మహిళల ఆరోగ్యం పునాది వంటిదన్నారు. గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు పోషక విలువలు కలిగిన సమతుల్య ఆహారం అందించడంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. ఆకు కూరలు, కూరగాయలు, పప్పుధాన్యాలు, చిరుధాన్యాలు, పండ్లను రోజువారీ ఆహారంలో భాగం చేసుకోవాలన్నారు. పోషణ్ అభియాన్ ద్వారా ప్రభుత్వం అందిస్తున్న సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ యాదగిరి యాదవ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కు మార్, గూడెం కల్పన మధుసూదన్ రెడ్డి, ఐసిడిఎస్ సిడిపిఓ జయ రాం నాయక్, ఎంఈఓ నాగేశ్వరరావు నాయక్, రామ్మో హన్, అంగన్‌వాడీ సిబ్బంది, మహిళలు, చిన్నారులు, పాల్గొన్నారు.

## హైదరాబాద్‌లో 'చలో లోక్ భవన్' ర్యాలీ



**పెద్దపల్లి , అక్టోబర్ 8 (తెలంగాణ వాణి జిల్లా ప్రతినిధి )**
సర్ ప్రక్రియలో జరిగిన అక్రమాలపై సీఈసీ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ ఇండియా కూటమి ఇచ్చిన 'సేవ్ డెమోక్రసీ' పిలుపులో భాగంగా టీపీసీసీ ఆధ్వర్యంలో గురువారం హైదరాబాద్‌లో 'చలో లోక్ భవన్' ర్యాలీ నిర్వహించారు. నెక్లెస్ రోడ్‌లోని ఇందిరాగాంధీ విగ్రహం వద్ద నుంచి ప్రారంభమైన ఈ ర్యాలీలో టీపీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ మహేశ్ కుమార్ గౌడ్, ఏఐసీసీ సెక్రటరీ సచిన్ సావంత్, రాష్ట్ర మంత్రులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులతో కలిసి రాష్ట్ర ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పలు కార్పొరేషన్ల చైర్మన్లు, కాంగ్రెస్ అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కొల్చారంలో 46 గ్రాముల గంజాయి స్వాధీనం

### ఒకరి అరెస్ట్.. ద్విచక్రవాహనం, సెల్‌ఫోన్ సీజ్



**మెదక్, కొల్చారం, అక్టోబర్ 8 (తెలంగాణ వాణి ప్రతినిధి):**
కొల్చారం మండలం అప్పాజీపల్లి గ్రామ శివారులో అక్రమంగా గంజాయి తరలిస్తున్న యువకుడిని పోలీసులు అరెస్ట్ చేశారు. అతని వద్ద నుంచి 46 గ్రాముల ఎండు గంజాయి, ద్విచక్ర వాహనం, సెల్‌ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నారు. నిందితుడిని కొల్చారం గ్రామానికి చెందిన తెనుగు సాయికుమార్ (19)గా గుర్తించారు. నిందితుడిపై మాదకద్రవ్యాల నియంత్రణ చట్టం కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.





## రాహుల్ గాంధీ అరెస్టుకు నిరసనగా కాంగ్రెస్ ధర్నా

**డిండి, అక్టోబర్ 8 (తెలంగాణ వాణి ప్రతినిధి)**
ఢిల్లీలో రాహుల్ గాంధీ, ప్రియాంకా గాంధీతో పాటు ఇండియా కూటమి ఎంపీల అరెస్టును నిరసిస్తూ డిండి మండల కేంద్రంలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గడ్డమీది సాయి మాట్లాడుతూ ప్రతిపక్షాల గొంతు నొక్కేందుకు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం నిరంకుశంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. ఓటర్ల జాబితా అవకతవకలు, ఎన్నికల వ్యవహారాలపై ప్రశ్నించేందుకు శాంతియుతంగా వెళ్తున్న ప్రతిపక్ష నేతలను అరెస్టు చేయడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమన్నారు. ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, వార్డు సభ్యులు, యువజన కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## టీబీ రహిత గ్రామాలకు ప్రశంసా పత్రాలు



**శంకరపట్నం, అక్టోబర్ 8 (తెలంగాణ వాణి):**
కరీంనగర్ కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన టీబీ ముక్తి అభియాన్ కార్యక్రమంలో శంకరపట్నం మండలంలోని 14 గ్రామాలను క్షయరహిత గ్రామాలుగా గుర్తించి సర్పంచులకు ప్రశంసా పత్రాలు అందజేశారు. ఇప్పలపల్లి, కాచాపూర్, రాజాపూర్, వంకాయగూడెం, నల్ల వెంకయ్యపల్లి, ముత్తారం, మెట్పల్లి, మక్త, కొత్తగట్టు, గూడాటిపల్లి, గద్దపాక, అంబేద్కర్‌నగర్, అరకండ్ల, కల్వల కన్నాపూర్ గ్రామాలకు ఈ గుర్తింపు లభించింది. కాచాపూర్ సర్పంచ్ భూకంటి మాధవిమధు మాట్లాడుతూ గ్రామం టీబీ రహితంగా ఎంపిక కావడం సంతోషకరమన్నారు. గ్రామ ప్రజలు, ప్రజాప్రతినిధులు, వైద్య ఆరోగ్య శాఖ, పంచాయతీ సిబ్బంది సహకారంతో ఈ గుర్తింపు సాధ్యమైందని తెలిపారు.

## పడమటి తండాలో పోషణ మాసం కార్యక్రమం



**డిండి, అక్టోబర్ 8 (తెలంగాణ వాణి ప్రతినిధి)**
డిండి మండలం పడమటి తండా అంగన్వాడీ కేంద్రంలో పోషణ మాసం కార్యక్రమాన్ని నిర్వహించారు. సెక్టార్ సూపర్‌వైజర్ ఎం. రేణుక పాల్గొని గర్భిణీలు, బాలింతలు, చిన్నారులకు పోషకాహారంపై అవగాహన కల్పించారు. ఆకుకూరలు, చిరుధాన్యాలు, మొలకెత్తిన పప్పులు, పండ్లు తీసుకోవాలని సూచించారు. ఆరు నెలల వరకు శిశువులకు తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని, అనంతరం అనుబంధ ఆహారం అందించాలని తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ మునావత్ దివ్య శంకర్ శంనాయక్, అంగన్వాడీ టీచర్ చిట్టి, ఆశా కార్యకర్త మునావత్ సత్తి, పంచాయతీ కార్యదర్శి రావుల నవ్య, తల్లులు, గర్భిణీలు, బాలింతలు పాల్గొన్నారు.

## వెల్మకన్నలో ఉచిత వైద్య శిబిరం



**కౌడిపల్లి, అక్టోబర్ 7 (తెలంగాణ వాణి ప్రతినిధి)**
కౌడిపల్లి మండలం వెల్మకన్నలో సింధు హాస్పిటల్ ఆధ్వర్యంలో క్యాన్సర్, గుండె సంబంధిత వ్యాధుల స్క్రీనింగ్ కోసం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. సర్పంచ్ కుమ్మరి శివలీల సతీష్ శిబిరాన్ని ప్రారంభించారు. వైద్యులు డాక్టర్ పి. యమున, డాక్టర్ ఆదిత్య, డాక్టర్ అబ్దుల్ అజీజ్ గ్రామస్థులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. అవసరమైన వారికి 2డీ ఎకో, మామోగ్రామ్ తదితర పరీక్షలు చేసి, మెరుగైన చికిత్స అవసరమైన వారిని సింధు ఆసుపత్రికి రెఫర్ చేశారు. తెల్ల రేషన్ కార్డు ఉన్నవారికి ఆసుపత్రిలో ఉచిత వైద్యం అందిస్తామని మార్కెటింగ్ మేనేజర్ విజయ్ కుమార్ తెలిపారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ చౌదరిపేట ప్రభు, మాజీ వైస్ ఎంపీపీ బొడ్ల నవీన్ గుప్తా, ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

## కిసాన్ నగర్‌లో బీజేపీ బైక్ ర్యాలీ

### గంగుల హయాంలో అభివృద్ధి పనులపై బీజేపీ నేతల ప్రశ్నలు



**కరీంనగర్, అక్టోబర్ 8 (తెలంగాణ వాణి ప్రతినిధి)**: కిసాన్ నగర్‌తో పాటు కరీంనగర్‌లో బీజేపీకి ప్రజల మద్దతు బలంగా ఉందని బీజేపీ జిల్లా అధ్యక్షుడు సాయిని మల్లేశం, డిప్యూటీ మేయర్ యాదగిరి సునీల్ రావు అన్నారు. బీజేపీ జిల్లా శాఖ ఆధ్వర్యంలో కిసాన్ నగర్ నుంచి చింతల వరకు నిర్వహించిన బైక్ ర్యాలీలో వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ.. కిసాన్ నగర్‌కు కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్‌తో ప్రత్యేక అనుబంధం ఉందన్నారు. కేంద్ర నిధులతో నగరంలో స్మార్ట్ సిటీ, అమృత్, అర్బన్ ఛాలెంజ్ ఫండ్ ద్వారా పలు అభివృద్ధి పనులు చేపట్టినట్లు తెలిపారు. మాజీ మంత్రి గంగుల కమలాకర్ హయాంలో చేపట్టిన ఐటీ టవర్, మానేరు రివర్ ఫ్రంట్, కేబుల్ బ్రిడ్జి తదితర పనులపై ప్రజలకు వివరాలు వెల్లడించాలని డిమాండ్ చేశారు. గంగులపై అవినీతి, భూకబ్జాలకు సంబంధించిన అంశాలు అసెంబ్లీలో చర్చకు వచ్చాయని ఆరోపించారు. కార్యక్రమంలో పార్లమెంట్ కన్వీనర్ బోయినిపల్లి ప్రవీణ్ రావు, కార్పొరేటర్లు, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## హుస్నాబాద్‌లో రావణవధ కార్యక్రమం వద్దు



**హుస్నాబాద్, అక్టోబర్ 8 (తెలంగాణ వాణి ఆర్‌సీ):** హుస్నాబాద్‌లో రావణవధ కార్యక్రమాన్ని నిర్వహించవద్దని జనజాగృతి నేత రవీందర్ కోరారు. రావణుడి దిష్టిబొమ్మ దహనం పేరుతో బాణాసంచా కాల్చడం వల్ల పర్యావరణానికి నష్టం వాటిల్లుతుందని, దీనిని నివారించాలని అన్నారు. ఇదే సమావేశంలో మానవ హక్కుల నేత డా. బాలగోపాల్ 17వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. జేఏసీ కోఆర్డినేటర్ మేకల వీరన్న యాదవ్ మాట్లాడుతూ హక్కుల ఉల్లంఘన జరిగిన ప్రతి సందర్భంలో బాలగోపాల్ పోరాడారని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో "జనజాగృతి" అధ్యక్షుడు ముక్కెర సంపత్ కుమార్, బీఎస్పీ నాయకులు బోయిని బాబు, ప్రజాసంఘాల నాయకులు మెతుకు కొమురయ్య, నాంపల్లి సమ్మయ్య, ఇల్లందుల లక్ష్మణ్ గౌడ్, గడిపే చిన్నబాలు తదితరులు పాల్గొన్నారు

## జిల్లా ఉపాధ్యక్షుడు బైండ్ల శ్రీకాంత్ కు సన్మానం.



**ఇబ్రహీంపట్నం అక్టోబర్ 8 (తెలంగాణ వాణి విలేకరి)**
జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో జగిత్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉప అధ్యక్షులుగా నియమితులైన బైండ్ల శ్రీకాంత్ కి ఇబ్రహీంపట్నం మండల కాంగ్రెస్ నాయకులు శుభాకాంక్షలు తెలిపి సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా శ్రీకాంత్ మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజలకు, పార్టీ కార్యకర్తలను సమన్వయపరుస్తూ పార్టీ బలోపేతం కృషి చేస్తానని తెలిపారు. ఈ నియామకం చేసిన కోరుట్ల నియోజకవర్గం టిపిసిసి డెలిగేట్ కల్వకుంట్ల సుజిత్ రావుకి జిల్లా అధ్యక్షుడు నందయ్య కి మెట్పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ కోన గోవర్ధన్ కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు దీపక్ రాజ్ ఇబ్రహీంపట్నం యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నల్లూరి సాగర్, ఫిషర్మెన్ మండల అధ్యక్షుడు మగ్గిడి నందం తిమ్మాపూర్ మాజీ ఉప సర్పంచ్ సల్ల సునీల్, ఎన్ ఎస్ యు ఐ కార్యదర్శి చీమల రాజు, సోషల్ మీడియా కోఆర్డినేటర్ కనుక దినేష్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు కళ్లెం శ్రీనివాస్,మల్లేష్, జయకర్ పిట్టల వెంకటేష్, మారుతి, తదితరులు పాల్గొన్నారు.

## సాంకేతికతను ఆలోచనాత్మకంగా ఉపయోగించాలి

### గీతం విద్యార్థులకు టీసీఎస్ విభాగాధిపతి

### డాక్టర్ ఇంద్రాని ప్రమోద్ కెల్కర్ సూచన



**పటాన్‌చెరు, అక్టోబర్ 8 (తెలంగాణ వాణి):**



విద్యార్థులు ఆరోగ్యకరమైన డిజిటల్ అలవాట్లను పెంపొందించుకుని సాంకేతికతను ఆలోచనాత్మకంగా ఉపయోగించాలని టీసీఎస్ ఐయాన్ నాణ్యత, విశ్లేషణ విభాగాధిపతి డాక్టర్ ఇంద్రాని ప్రమోద్ కెల్కర్ సూచించారు. గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో మహిళా సాధికారత విభాగం ఆధ్వర్యంలో 'సాంకేతికత--మానసిక ఆరోగ్యం'పై నిర్వహించిన ఉపన్యాసంలో ఆమె మాట్లాడారు. అధిక స్క్రీన్ సమయం, సోషల్ మీడియా వినియోగం, డిజిటల్ ఓవర్‌లోడ్, సైబర్ బెదిరింపులు, నిద్రకు అంతరాయం వంటి అంశాలు మానసిక ఆరోగ్యంపై ప్రభావం చూపుతాయని తెలిపారు. ముఖ్యంగా ఇంజినీరింగ్, ఐటీ విద్యార్థులు విద్యా ఒత్తిడి, అధిక స్క్రీన్ సమయం, నిద్రలేమితో మానసిక అలసటకు గురయ్యే అవకాశం ఉందన్నారు. అభ్యాసం, సృజనాత్మకత, ఉత్పాదకత పెంపొందేలా సాంకేతికతను వినియోగించుకోవాలని సూచించారు.

## సాకి చెరువు కట్టపై ఘనంగా బతుకమ్మ వేడుకలు

**ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి**

**పటాన్‌చెరు, అక్టోబర్ 8 (తెలంగాణ వాణి):**
సద్దుల బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు సాకి చెరువు కట్టపై విస్తృత ఏర్పాట్లు చేస్తున్నట్లు పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి తెలిపారు. గురువారం మున్సిపల్ అధికారులతో కలిసి ఏర్పాట్లను పరిశీలించి పలు సూచనలు చేశారు. వేలాది మంది మహిళలు తరలివచ్చే అవకాశం ఉన్నందున ప్రత్యేక లైటింగ్, పార్కింగ్, తాగునీరు, పారిశుద్ధ్య సదుపాయాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు. బతుకమ్మ నిమజ్జన ఘాట్ వద్ద భద్రతకు ప్రాధాన్యం ఇస్తూ గజ ఈతగాళ్లను అందుబాటులో ఉంచాలని సూచించారు. సినీ, జానపద కళాకారులతో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. సాకి చెరువుతో పాటు బండలగూడ,



రామచంద్రాపురం, అమీన్‌పూర్, బీరంగూడ, తెల్లాపూర్, ముత్తంగి, బొల్లారం ప్రాంతాల్లోని బతుకమ్మ ఘాట్లను కూడా సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకలను విజయవంతం చేయాలని ఎమ్మెల్యే కోరారు.

## గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలో ఘనంగా బతుకమ్మ ఉత్సవాలు



**ఎల్లారెడ్డి, అక్టోబర్ 8 (తెలంగాణ వాణి ప్రతినిధి):**
కామారెడ్డి జిల్లా సదాశివనగర్ మండలం మర్కల్‌లోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాలలో బతుకమ్మ ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. అధ్యాపకులు, విద్యార్థినులు తీరొక్క పూలతో బతుకమ్మలను అలంకరించి ఆటపాటలతో వేడుకలు జరుపుకున్నారు. విద్యార్థినులకు పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ సి. శోభారాణి, వైస్ ప్రిన్సిపాల్ ఎస్. కృష్ణవేణి, కల్చరల్ కమిటీ కోఆర్డినేటర్ డాక్టర్ కే. వనజ, సభ్యురాలు నవనీత, అధ్యాపకులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

## ఆదిలాబాద్‌లో కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిరసన

### 'సేవ్ డెమోక్రసీ' పిలుపులో భాగంగా బైక్ ర్యాలీ



**ఆదిలాబాద్, అక్టోబర్ 8 (తెలంగాణ వాణి ప్రతినిధి):**
ఓటరు సవరణ ప్రక్రియలో అక్రమాలకు పాల్పడ్డారంటూ కేంద్ర ఎన్నికల ప్రధాన కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఆదిలాబాద్‌లో నిరసన చేపట్టారు. 'సేవ్ డెమోక్రసీ' పిలుపులో భాగంగా మార్కెట్ కమిటీ చైర్మన్ బోరంచు శ్రీకాంత్‌రెడ్డి, మాజీ డీసీసీ అధ్యక్షుడు సాజిద్‌ఖాన్ నేతృత్వంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. నల్ల బ్యాడ్జీలు, జెండాలతో ర్యాలీగా అంబేద్కర్ చౌక్‌కు చేరుకుని కేంద్ర ప్రభుత్వం, ఎన్నికల సంఘానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం సమర్పించారు. ఓటు హక్కు ప్రజాస్వామ్యానికి పునాది అని, ఎన్నికల ప్రక్రియపై వస్తున్న ఆరోపణలపై సమగ్ర సమాధానం ఇవ్వాలని శ్రీకాంత్‌రెడ్డి డిమాండ్ చేశారు. కార్యక్రమంలో గిమ్మ సంతోష్, బెజ్జంకి అనిల్‌కుమార్, గౌలి సంజీవ్‌కుమార్, బండారి సతీష్, అన్నపూర్ణ, పరమేశ్వర్, సయ్యద్ షాహిద్, చరణ్‌గౌడ్, సుధాకర్‌గౌడ్, మోతీరామ్, బండి దేవదాస్‌చారి, అత్తర్‌అలీ, కాడే సంతోష్, సిరాజుద్దీన్, మేకల జితేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ సెల్ జిల్లా వైస్ చైర్మన్‌గా పాముల వెంకటేష్



**మందమర్రి, అక్టోబర్ 8 (తెలంగాణ వాణి):**
మంచిర్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ వైస్ చైర్మన్‌గా పాముల వెంకటేష్ నియమితులయ్యారు. గురువారం రాష్ట్ర కార్మిక, మైనింగ్ శాఖ మంత్రి డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి ఆయనకు నియామక ఉత్తర్వులు అందజేశారు. ఈ సందర్భంగా వెంకటేష్ మాట్లాడుతూ తనకు అప్పగించిన బాధ్యతలను సమర్థంగా నిర్వహిస్తూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానన్నారు. తన నియామకానికి సహకరించిన మంత్రి వివేక్ వెంకటస్వామి, ఎంపీ గడ్డం వంశీకృష్ణ, ఎస్సీ సెల్ రాష్ట్ర చైర్మన్ కవ్వంపల్లి సత్యనారాయణ, డీసీసీ అధ్యక్షుడు పిన్నింటి రఘునాథరెడ్డి, జిల్లా ఎస్సీ సెల్ చైర్మన్ పైడిమల్ల నర్సింగ్‌తో పాటు పార్టీ నాయకులు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు.

## కేరళ పాఠశాలలో ఘనంగా బతుకమ్మ సంబరాలు

**లక్షెట్టిపేట, అక్టోబర్ 08 (తెలంగాణ వాణి):**



లక్షెట్టిపేటలోని కేరళ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్‌లో బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు సహజసిద్ధమైన రంగురంగుల పూలతో బతుకమ్మలను తయారు చేసి, సంప్రదాయ దుస్తుల్లో బతుకమ్మ పాటలు పాడుతూ ఉత్సాహంగా వేడుకల్లో పాల్గొన్నారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలపై విద్యార్థులకు అవగాహన కల్పించడంతో పాటు ప్రకృతి, పర్యావరణ పరిరక్షణపై చైతన్యం కల్పించడమే కార్యక్రమం ఉద్దేశమని పాఠశాల నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



## కస్తూర్బా విద్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్

**నిజామాబాద్, అక్టోబర్ 8 (తెలంగాణ వాణి ప్రతినిధి)**: సిరికొండ మండలం పెద్దవాల్గోట్‌లోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని కలెక్టర్ ఇలా త్రిపాఠి గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాల పరిసరాలు అపరిశుభ్రంగా ఉండటంపై అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేసి, వెంటనే శుభ్రం చేయించాలని ఆదేశించారు. సిబ్బంది, విద్యార్థినుల హాజరు వివరాలను పరిశీలించిన కలెక్టర్.. హాజరులో తేడాలు ఉంటే జీతాలు నిలిపివేస్తామని హెచ్చరించారు. టాయిలెట్లు, ఫ్లోరింగ్ తదితర మౌలిక సదుపాయాల పనులను వెంటనే చేపట్టాలని సూచించారు. విద్యార్థినులకు నాణ్యమైన పౌష్టికాహారం అందించాలని, నిరుపయోగంగా ఉన్న ఆర్‌ఓ ప్లాంట్‌ను మరమ్మతు చేయించాలని ఆదేశించారు. వారం, పది రోజుల్లో తిరిగి తనిఖీ చేస్తానని, అప్పటిలోగా లోటుపాట్లను సరిచేయాలని అధికారులను ఆదేశించారు. కలెక్టర్ వెంట తహసీల్దార్ రవీందర్, ఎంపీడీఓ ఆరిఫ్ అహ్మద్, ఎంఈఓ రాములు తదితరులు ఉన్నారు.

## కేజీబీవీ జూనియర్ కళాశాలను తనిఖీ చేసిన ప్రిన్సిపల్ సెక్రెటరీ యోగితా రాణా



**ఆదిలాబాద్, అక్టోబర్ 8 (తెలంగాణ వాణి ప్రతినిధి):**
విద్యార్థినులకు నాణ్యమైన విద్యతో పాటు మెరుగైన వసతులు, పౌష్టికాహారం అందేలా చర్యలు తీసుకోవాలని విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ యోగితా రాణా అధికారులను ఆదేశించారు. జిల్లా కేంద్రంలోని సంజయ్‌నగర్ కేజీబీవీ జూనియర్ కళాశాలను కలెక్టర్ రాజర్షి షాతో కలిసి ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. తరగతి గదులు, వసతి గృహం, వంటగది, భోజన ప్రదేశం, పరిసరాలను పరిశీలించి విద్యాబోధన, వసతి, భోజన సదుపాయాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థినులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఐటీడీఏ పీవో మంద మకరంద్, డీఈవో మాధవి, ప్రిన్సిపల్ దీప్తి, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

## వెట్టిచాకిరీ రహిత సమాజమే లక్ష్యం

### 'స్వేచ్ఛా రథం' ప్రారంభించిన కలెక్టర్ రాజర్షి షా



**ఆదిలాబాద్, అక్టోబర్ 08 (తెలంగాణ వాణి ప్రతినిధి):**
జిల్లాలో వెట్టిచాకిరీ నిర్మూలన, నివారణపై అవగాహనను విస్తృతం చేసేందుకు 'స్వేచ్ఛా రథం'ను జిల్లా కలెక్టర్ రాజర్షి షా బుధవారం కలెక్టరేట్‌లో జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా డిప్యూటీ కమిషనర్ ఆఫ్ లేబర్ ఈ. ముత్యం రెడ్డి వెట్టిచాకిరీ నిర్మూలనపై ప్రతిజ్ఞ చేయించారు. వెట్టిచాకిరీ నిర్మూలన చట్టం అమల్లో ఉన్నప్పటికీ అక్కడక్కడా ఘటనలు వెలుగుచూస్తున్నాయని, బాల కార్మికుల విముక్తికి ప్రత్యేక రక్షణ చర్యలు చేపడుతున్నట్లు కలెక్టర్ తెలిపారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ఆర్.ఎస్. చిత్రు, ఐటీడీఏ పీవో మంద మకరంద్, చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ స్వామి, ఏసీఎల్ వినోద్, జేఏ శంకర్ గుప్తా, ఎస్. తిరుపతి, డీసీఆర్బీ ఏహెచ్‌టీయూ అధికారి హకీమ్, డీఎల్ఎస్ఏ ప్రతినిధులు అశోక్, గంగారాం, చంద్రకాంత్, రమేష్, సంగీత, వివిధ శాఖల అధికారులు, పారా లీగల్ వాలంటీర్లు పాల్గొన్నారు.

## జల సమస్యల పరిష్కారానికి వాట్సాప్ గ్రీవెన్స్ సెల్

**నిర్మల్ టౌన్, అక్టోబర్ 08 (తెలంగాణ వాణి విలేఖరి)**
ప్రజల సమస్యలను వేగంగా పరిష్కరించేందుకు ప్రత్యేక వాట్సాప్ గ్రీవెన్స్ సెల్‌ను అందుబాటులోకి తీసుకొచ్చినట్లు జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా తెలిపారు. ప్రజలు కలెక్టరేట్‌కు రాకుండానే తమ ఫిర్యాదులను 8317557897 నంబర్‌కు వాట్సాప్ ద్వారా పంపవచ్చన్నారు. ఫిర్యాదుతో పాటు పూర్తి వివరాలు, చిరునామా, సమస్యకు సంబంధించిన ఫొటోలు, ఆధారాలు పంపించాలని సూచించారు. ఫిర్యాదులను సంబంధిత శాఖలకు పంపించి, పరిష్కార పురోగతిని పర్యవేక్షిస్తామని తెలిపారు. ఈ నంబర్‌ను కేవలం వాట్సాప్ సేవలకే వినియోగించాలని, ఫోన్ కాల్స్ చేయవద్దని కలెక్టర్ సూచించారు.



## శనివారం నుంచి తాగునీటి సరఫరా

**రామకృష్ణాపూర్,అక్టోబర్ 08 (తెలంగాణ వాణి):**



రోడ్డు విస్తరణ పనుల కారణంగా నిలిచిపోయిన తాగునీటి సరఫరాను శనివారం నుంచి యథావిధిగా పునరుద్ధరిస్తామని మున్సిపల్ కమిషనర్ మురళీకృష్ణ తెలిపారు. పైప్‌లైన్ మార్పిడి పనులు పూర్తయ్యాయని, శుక్రవారం ట్రయల్ రన్ నిర్వహించి సమస్యలను పరిష్కరిస్తామని చెప్పారు. ప్రస్తుతం 3--4 ట్యాంకర్ల ద్వారా అవసరమైన ప్రాంతాలకు నీటిని అందిస్తున్నామని పేర్కొన్నారు. శనివారం నుంచి మిషన్ భగీరథ ద్వారా అన్ని వార్డులకు సాధారణంగా నీటి సరఫరా చేస్తామని, ప్రజలు సహకరించాలని కోరారు.

## ఎమ్మెల్యేపై వ్యాఖ్యలను ఖండించిన కాంగ్రెస్ నేతలు



**మంచిర్యాల, అక్టోబర్ 8 (తెలంగాణ వాణి):**
మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్‌సాగర్‌రావుపై మాజీ మున్సిపల్ చైర్మన్లు ఉప్పలయ్య, సురిమిల్ల వేణు, మాజీ కౌన్సిలర్ సంజీవ్ చేసిన వ్యాఖ్యలను కాంగ్రెస్ నాయకులు ఖండించారు. ఎమ్మెల్యే నివాసంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రామగిరి బానేష్, యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు జలీల్, కార్పొరేటర్ తాళ్ల సంపత్‌రెడ్డి, డీసీసీ ఉపాధ్యక్షురాలు అర్కాల హేమలత మాట్లాడారు. ఉప్పలయ్య హయాంలో భూకబ్జాలు, అక్రమ వసూళ్లు, గ్రూపు రాజకీయాలతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొన్నారని వారు ఆరోపించారు. పేదల కోసం 2009లో కేటాయించిన 210 స్థలాల విషయంలో వసూళ్ల ఆరోపణలపై సమాధానం చెప్పాలని జలీల్ డిమాండ్ చేశారు. రాజకీయ స్వార్థంతో ఎమ్మెల్యేపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించబోమని హెచ్చరించారు. ఎమ్మెల్యేపై విమర్శలు చేసే ముందు తమ గత చరిత్రను గుర్తు చేసుకోవాలని సూచించారు.

## టీబీ నిర్మూలనకు సమష్టి కృషి



**మంచిర్యాల, అక్టోబర్ 08 (తెలంగాణ వాణి):**
2030 నాటికి దేశాన్ని టీబీ రహితంగా మార్చేందుకు సమష్టిగా కృషి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ పి.చంద్రయ్య అన్నారు. నస్పూర్ ఐడీఓసీలో నిర్వహించిన టీబీ ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. జిల్లాలో 15 టీబీ ముక్త్ గ్రామ పంచాయతీలను గుర్తించామని, ప్రస్తుతం 265 యాక్టివ్ కేసులు ఉన్నాయని తెలిపారు. అనుమానితులకు పరీక్షలు నిర్వహించి, రోగులకు మందులు, పోషకాహారం అందిస్తున్నట్లు పేర్కొన్నారు. టీబీ లక్షణాలు ఉంటే వెంటనే వైద్యులను సంప్రదించాలని సూచించారు.

## భైంసాలో కాంగ్రెస్ 'బ్లాక్ డే'



**నిర్మల్--భైంసా, అక్టోబర్ 8 (తెలంగాణ వాణి ప్రతినిధి)**: కేంద్ర ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ కాంగ్రెస్ ఆధ్వర్యంలో భైంసాలో 'బ్లాక్ డే' నిర్వహించారు. ముధోల్ మాజీ ఎమ్మెల్యే జి. విఠల్‌రెడ్డి ఆదేశాలు, ఏఐసీసీ పిలుపు మేరకు, డీసీసీ అధ్యక్షుడు, ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ సూచనలతో అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన చేపట్టారు.
కేంద్ర ప్రభుత్వం ప్రజాస్వామ్య, రాజ్యాంగ విలువలకు విరుద్ధంగా వ్యవహరిస్తోందని నాయకులు ఆరోపించారు. అనంతరం భైంసా డివిజనల్ సబ్ కలెక్టర్ కార్యాలయంలో డీఏవోకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సిందే గజానన్, మార్కెట్ కమిటీ చైర్మన్ సిందే ఆనందరావు పటేల్, వైస్ చైర్మన్ ఫారూక్, సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, ఎన్‌ఎస్‌యూఐ నాయకులు, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఈ నెల 11న భవాని మాలధారణలు

**ఎల్లారెడ్డి, అక్టోబర్ 8 (తెలంగాణ వాణి ప్రతినిధి)**



: బాన్సువాడ పట్టణంలోని కోటదుర్గమ్మ ఆలయంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఈ నెల 11న ఉదయం 6 గంటల నుంచి భవాని మాలధారణ కార్యక్రమం నిర్వహించనున్నట్లు కాశీ దండి సుదర్శన స్వామిజీ తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి దీక్షలు చేపట్టాలని కోరారు. అనంతరం ప్రత్యేక కుంకుమార్చన, పూజలు నిర్వహించనున్నట్లు తెలిపారు.

R N I No. APTEL/2012/53127


## మేడిగూడలో ఉచిత వైద్య శిబిరం



**ఆదిలాబాద్, అక్టోబర్ 8 (తెలంగాణ వాణి ప్రతినిధి):**
సత్నాల మండలం మేడిగూడలో జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో 'పోలీసులు మీకోసం' కార్యక్రమంలో భాగంగా ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఎస్పీ అఖిల్ మహాజన్ ముఖ్యఅతిథిగా పాల్గొని శిబిరాన్ని ప్రారంభించారు. న్యూరో, గైనకాలజీ, డెంటల్, పీడియాట్రిక్స్, కంటి వైద్య నిపుణులు సుమారు 200 మంది గ్రామస్తులు, విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన చికిత్స, సూచనలు అందించారు. ఈ కార్యక్రమం పోలీసు--ప్రజల మధ్య సత్సంబంధాల బలోపేతానికి దోహదపడుతుందని ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో జైనథ్ సీఐ జి. శ్రావణ్, ఎస్సై పి. గౌతమ్, గ్రామ సర్పంచ్ లక్ష్మీబాయి, ఉప సర్పంచ్ నౌసర్, వైద్యులు నవీన్ రెడ్డి, సిద్ధార్థ్, భాగ్యలక్ష్మి, ఆనంద్, రామకృష్ణ, ఎల్.వి. ప్రసాద్ ఆసుపత్రి సిబ్బంది, గ్రామ పెద్దలు రామ్ రెడ్డి, శివప్రసాద్ రెడ్డి, గ్రామ ప్రజలు, యువత, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ బడుల్లో విద్యా ప్రమాణాలు పెంచాలి




**నిర్మల్ టౌన్, అక్టోబర్ 08 (తెలంగాణ వాణి విలేఖరి)**
ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలను మెరుగుపరిచి, విద్యార్థుల అభ్యసన సామర్థ్యాన్ని పెంచేలా ఉపాధ్యాయులు అంకితభావంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా ఆదేశించారు. చదువులో వెనుకబడిన విద్యార్థులను గుర్తించి ప్రత్యేక బోధన అందించాలని సూచించారు. కలెక్టరేట్‌లో నిర్వహించిన విద్యాశాఖ సమీక్షలో కలెక్టర్ మాట్లాడుతూ, విద్యార్థుల ప్రగతిని నిరంతరం అంచనా వేసి అవసరమైన ప్రత్యేక తరగతులు నిర్వహించాలన్నారు. విద్యార్థుల హాజరు వంద శాతం ఉండేలా తల్లిదండ్రులతో సమన్వయం చేసుకోవాలని సూచించారు. బోర్డు పరీక్షలకు ఇప్పటి నుంచే పకడ్బందీ ప్రణాళికతో సిద్ధం చేసి, విద్యార్థుల్లో పరీక్షల భయాన్ని తొలగించాలని తెలిపారు. పాఠశాలల్లో మౌలిక వసతులు, పరిశుభ్రమైన వాతావరణం ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

## సోషల్ మీడియాలో వస్తున్న ఆరోపణలు అవాస్తవం

### ఆరోపణలపై నిజనిర్ధారణ కమిటీ ఏర్పాటు చేయాలి : వడ్డీ మోహన్‌రెడ్డి




**నిజామాబాద్, అక్టోబర్ 08 (తెలంగాణ వాణి ప్రతినిధి)**
తనపై సోషల్ మీడియాలో వస్తున్న ఆరోపణలు పూర్తిగా అవాస్తవమని రైస్ మిల్లర్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వడ్డీ మోహన్‌రెడ్డి అన్నారు. రాజకీయంగా తన ఎదుగుదలను ఓర్వలేక కొందరు బీఆర్ఎస్, కాంగ్రెస్ నాయకులు దుష్ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. గురువారం నిజామాబాద్‌లోని రైస్ భవన్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తాను ఎక్కడా లారీలను అడ్డుకోవడం లేదని, ఎప్పటికీ రైతుల పక్షానే ఉంటానని స్పష్టం చేశారు. తనపై వచ్చిన ఆరోపణలపై జిల్లా కలెక్టర్, పోలీస్ కమిషనర్ ఆధ్వర్యంలో నిజనిర్ధారణ కమిటీ ఏర్పాటు చేసి వాస్తవాలను వెలుగులోకి తేవాలని డిమాండ్ చేశారు. రైతులు తమ ధాన్యాన్ని ఎక్కడ మంచి ధర లభిస్తే అక్కడ విక్రయించుకునే స్వేచ్ఛ ఉందని పేర్కొన్నారు. తనపై వచ్చిన ఆరోపణలు రుజువైతే ఏ శిక్షకైనా సిద్ధమని అన్నారు. సమావేశంలో రైస్ మిల్లర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు మోటూరి దయానంద్ గుప్తా, లాబిశెట్టి శ్రీనివాస్, పలువురు రైస్ మిల్లర్లు పాల్గొన్నారు.

## గవర్నర్ చేతుల మీదుగా మద్దెల ప్రశాంత్‌కు బంగారు పతకం

**మందమర్రి, అక్టోబర్ 08 (తెలంగాణ వాణి):**




మందమర్రి విద్యానగర్‌కు చెందిన మద్దెల ప్రశాంత్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ 27వ స్నాతకోత్సవంలో బంగారు పతకం అందుకున్నారు. హైదరాబాద్‌లోని భవనం వెంకట్రామ్ ఆడిటోరియంలో జరిగిన కార్యక్రమంలో తెలంగాణ గవర్నర్ చేతుల మీదుగా ప్రశాంత్ ఈ పతకాన్ని స్వీకరించారు. బ్యాచిలర్ ఆఫ్ లైబ్రరీ అండ్ ఇన్ఫర్మేషన్ సైన్స్ కోర్సులో ప్రథమ శ్రేణిలో అత్యధిక మార్కులు సాధించినందుకు ఈ అవార్డు దక్కింది. ప్రస్తుతం ప్రశాంత్ కేంద్ర ప్రభుత్వ శాఖలో గెజిటెడ్ అధికారి హోదాలో ఇంజనీర్‌గా విధులు నిర్వహిస్తున్నారు. ఆయన విజయంపై కుటుంబ సభ్యులు, సన్నిహితులు హర్షం వ్యక్తం చేశారు.

## అక్రమ అరెస్టులకు నిరసనగా కాంగ్రెస్ ధర్నా



**చౌటుప్పల్, అక్టోబర్ 8 (తెలంగాణ వాణి డివిజన్ ప్రతినిధి):**
కేంద్ర ప్రభుత్వం, కేంద్ర ఎన్నికల సంఘం తీరును నిరసిస్తూ, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీతో పాటు ఇండియా కూటమి నేతల అరెస్టులు, లాఠీచార్జీలను ఖండిస్తూ చౌటుప్పల్‌లో కాంగ్రెస్ ఆధ్వర్యంలో గురువారం ధర్నా నిర్వహించారు. కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఓటు చోరీ ఆరోపణలపై పార్లమెంటులో జరుగుతున్న నిరసనలకు మద్దతుగా ఈ ఆందోళన చేపట్టినట్లు నాయకులు తెలిపారు. కార్యక్రమంలో బ్లాక్ అధ్యక్షుడు ఆకుల ఇంద్రసేనారెడ్డి, మండల అధ్యక్షుడు బోయే దేవేందర్, మున్సిపల్ అధ్యక్షుడు కాసర్ల శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు సరిపడా కరెంటు ఇవ్వలేని ప్రభుత్వానికి పాలించే అర్హత ఎక్కడిది?

- **మాటల్లో 24 గంటలు..**
  **క్షేత్రస్థాయిలో విద్యుత్ కోతలా?**
- **మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్**



**చిలుకూరు, అక్టోబర్ 08 (తెలంగాణ వాణి)**
వ్యవసాయానికి నిరంతర విద్యుత్ సరఫరా చేయడంలో ప్రభుత్వం విఫలమైందని కోదాడ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ ఆరోపించారు. గురువారం చిలుకూరు మండల కేంద్రంలోని విద్యుత్ సబ్‌స్టేషన్‌ను సందర్శించిన ఆయన విద్యుత్ సరఫరా లాగ్‌బుక్‌లు, రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం 24 గంటల విద్యుత్ సరఫరా చేస్తున్నామని చెబుతున్నప్పటికీ క్షేత్రస్థాయిలో రైతులు విద్యుత్ కోతలు, లోవోల్టేజీ, తరచూ అంతరాయాలతో ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. అధికారిక రికార్డుల్లో నమోదైన సరఫరా గంటలు, రైతులకు వాస్తవంగా అందుతున్న విద్యుత్‌పై సమగ్రంగా పరిశీలన జరపాలని డిమాండ్ చేశారు. పంటలకు నష్టం కలగకుండా వ్యవసాయ మోటార్లకు సక్రమంగా విద్యుత్ అందించాలని కోరారు.

## గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలపై బీఆర్ఎస్ సమావేశం



**నర్సంపేట, అక్టోబర్ 08 (తెలంగాణ వాణి ప్రతినిధి):**
వరంగల్--ఖమ్మం--నల్గొండ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో నర్సంపేట పట్టణ బీఆర్ఎస్ అధ్యక్షుడు నాగెల్లి వెంకట్ నారాయణగౌడ్ ఆధ్వర్యంలో పార్టీ నాయకులు, కార్యకర్తల సమావేశం నిర్వహించారు. మాజీ రాష్ట్ర రైతు సమన్వయ సమితి డైరెక్టర్ రాయిడి రవీందర్‌రెడ్డి పాల్గొని గ్రాడ్యుయేట్ ఓటర్ల నమోదు, ఎన్నికల సన్నద్ధతపై దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హత కలిగిన ప్రతి పట్టభద్రుడు ఫారం--18 ద్వారా గ్రాడ్యుయేట్ ఓటరుగా నమోదు చేసుకునేలా విస్తృతంగా అవగాహన కల్పించాలని సూచించారు. గతంలో ఓటరుగా నమోదైన వారు కూడా నిబంధనల ప్రకారం మళ్లీ నమోదు చేసుకోవాల్సి ఉంటుందని తెలిపారు. నర్సంపేట మున్సిపాలిటీ పరిధిలోని 30 వార్డుల్లో ఓటర్ల నమోదుపై ప్రత్యేక దృష్టి సారించాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పలువురు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## చదువుతోపాటు ఆటలు కూడా ముఖ్యమే



**చౌటుప్పల్, అక్టోబర్ 08 (తెలంగాణ వాణి డివిజన్ ప్రతినిధి):**
జై కేసారం ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు ఎస్సార్ లాబరేటరీస్ ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో స్టేషనరీ, పుస్తకాలు, ఆట వస్తువులను చౌటుప్పల్ ఎస్సై నర్సిరెడ్డి, ఎస్సై రాంబాబు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నర్సిరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని, చదువుతోపాటు ఆటలకు కూడా ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. ఎస్సై రాంబాబు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదివి తాను ఈ స్థాయికి వచ్చానని, విద్యార్థులు బాగా చదివి భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఎస్సార్ లాబరేటరీస్ ప్రతినిధులు మాట్లాడుతూ 14 ఏళ్లుగా పాఠశాలకు ఇద్దరు విద్యా వాలంటీర్లను నియమించి వేతనాలు అందిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామ ప్రజలు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మురుగు నీటి దుర్వాసన సమస్యకు తక్షణ పరిష్కారం చూపాలి



**కుత్బుల్లాపూర్, అక్టోబర్ 10 (తెలంగాణ వాణి):**
జీడిమెట్ల డివిజన్‌లోని జీడిమెట్ల గ్రామ పైప్‌లైన్ రోడ్డులో ఉన్న ఎన్సీఎల్ ఎల్బీ గోదావరి ప్రాంతంలో మురుగు నీటి దుర్వాసన సమస్యను బీఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ పరిశీలించారు. అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పర్యటించి సమస్యను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎక్కడా మురుగు నీరు నిల్వ ఉండకుండా, దిగువ ప్రాంతాలకు సాఫీగా ప్రవహించేలా తక్షణ చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా మౌలిక వసతులను మెరుగుపరచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఈఈ భద్రు, ప్రాజెక్ట్స్ ఈఈ గోపాల కృష్ణ, జీఎం మాధవి లత, డీఈ దుర్గా ప్రసాద్, మేనేజర్ శివప్రసాద్, ఎన్సీఎల్ ఎల్బీ గోదావరి ఫ్లాట్ ఓనర్స్ అసోసియేషన్ రాజేష్ మిశ్రా, ప్రధాన కార్యదర్శి జగన్నాథం, వైస్ ప్రెసిడెంట్ పి.ఎన్. అనురాధ, కోశాధికారి రామేశ్వర్ రావు, కల్చరర్ సెక్రెటరీ సతీష్ కుమార్, స్థానిక బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.





## 57 టీబీ ముక్త గ్రామపంచాయతీలకు ప్రశంసా పత్రాలు

**వనపర్తి, అక్టోబర్ 8 (తెలంగాణ వాణి ప్రతినిధి)**
టీబీ ముక్త భారత్ కార్యక్రమంలో భాగంగా వనపర్తి జిల్లాలో టీబీ ముక్త గ్రామపంచాయతీలుగా గుర్తింపు పొందిన 57 గ్రామపంచాయతీలకు జిల్లా కలెక్టర్, డీఎంహెచ్ఓ ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 57 గ్రామపంచాయతీలు టీబీ ముక్తంగా గుర్తింపు పొందడం ప్రజాప్రతినిధులు, అధికారులు, ఆరోగ్య సిబ్బంది సమిష్టి కృషికి నిదర్శనమన్నారు. మిగిలిన గ్రామపంచాయతీలు కూడా ఇదే స్ఫూర్తితో టీబీ నిర్మూలనకు కృషి చేయాలని సూచించారు. టీబీ లక్షణాలను తొలిదశలో గుర్తించి సకాలంలో పరీక్షలు, పూర్తిస్థాయి చికిత్స, నిరంతర పర్యవేక్షణతో వ్యాధి వ్యాప్తిని అరికట్టవచ్చన్నారు. సర్పంచులు, అధికారులు, ఆరోగ్య సిబ్బందిని ఈ సందర్భంగా అభినందించారు.

## చౌటుప్పల్‌లో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలి



**చౌటుప్పల్, అక్టోబర్ 8 (తెలంగాణ వాణి డివిజన్ ప్రతినిధి):**
చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలను ఏర్పాటు చేయాలని ఏఐఎస్ఎఫ్ యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శి ఉప్పుల శాంతికుమార్ డిమాండ్ చేశారు. ఏడు మండలాల నుంచి విద్యార్థులు ఉన్నత విద్య కోసం చౌటుప్పల్‌కు వస్తున్నారని, హైదరాబాద్, నల్గొండ, భువనగిరికి వెళ్లలేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లను విడుదల చేయాలని, ప్రభుత్వ సంక్షేమ హాస్టళ్లలో ఉన్నతాధికారుల పర్యవేక్షణ పెంచి రెగ్యులర్ వార్డెన్లను నియమించాలని కోరారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు పాల్గొన్నారు.

## గ్రామీణ ప్రజలకు చట్టాలపై అవగాహన అవసరం



**చౌటుప్పల్, అక్టోబర్ 8 (తెలంగాణ వాణి డివిజన్ ప్రతినిధి)**
గ్రామీణ ప్రాంత ప్రజలు చట్టాలు, న్యాయపరమైన హక్కులపై అవగాహన కలిగి ఉండాలని దేవలమ్మ నాగారం సర్పంచ్ సురుగు గౌరి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ యాదాద్రి భువనగిరి జిల్లా ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ ఆవరణలో గురువారం న్యాయ అవగాహన సదస్సు నిర్వహించారు. ముఖ్యఅతిథి అసిస్టెంట్ డిఫెన్స్ కౌన్సిల్ గంధం నాగరాజు బాల్యవివాహాలు, బాల కార్మికుల నిర్మూలన, మాదకద్రవ్యాల దుష్పరిణామాలు, ప్రాథమిక హక్కులు, బాధ్యతలు, చట్టాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎంపీఓ చంద్రశేఖర్, ఉపసర్పంచ్ అనూప్ రెడ్డి, వార్డు సభ్యులు ఊదరి రమేష్, దోనూరి కిరణ్ రెడ్డి, ఫాతిమాతో పాటు మహిళలు, యువకులు, వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.



## ప్రకృతిని పూజించే పండగే బతుకమ్మ

**భైంసా, అక్టోబర్ 08 (తెలంగాణ వాణి ప్రతినిధి)**
భైంసాలోని ఆల్ఫోర్స్ విద్యాసంస్థలో బతుకమ్మ ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చి పూజలు నిర్వహించారు. అనంతరం జమ్మిచెట్టుకు పూజలు చేసి ముందస్తు దసరా సంబరాలు జరుపుకున్నారు. సంప్రదాయ గీతాలు, సాంస్కృతిక నృత్యాలతో విద్యార్థులు సందడి చేశారు. ఈ సందర్భంగా ఆల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ వి. నరేందర్‌రెడ్డి మాటా్లడుతూ బతుకమ్మ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అని, ప్రకృతిని పూజించే గొప్ప సంస్కృతి తెలంగాణ సొంతమని అన్నారు. ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థులకు సంస్కృతి, సంప్రదాయాలపై అవగాహన కల్పిస్తాయని పేర్కొన్నారు.

## ఘనంగా ముందస్తు బతుకమ్మ వేడుకలు



**భైంసా, అక్టోబర్ 08 (తెలంగాణ వాణి ప్రతినిధి)**
భైంసాలోని గోపాల్‌రావు డిగ్రీ కళాశాలలో ముందస్తు బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ చైర్మన్ తూమొల్ల దత్తాత్రి వేడుకలను ప్రారంభించారు. విద్యార్థినులు తంగేడు, బంతి, చామంతి తదితర పూలతో బతుకమ్మలను పేర్చి, సంప్రదాయ దుస్తుల్లో బతుకమ్మ పాటలకు నృత్యాలు చేస్తూ సందడి చేశారు. ఈ సందర్భంగా దత్తాత్రి మాట్లాడుతూ బతుకమ్మ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అని అన్నారు. పూల పండుగ విశిష్టతను భావితరాలకు అందించేలా వేడుకలను నిర్వహించాలని సూచించారు. కార్యక్రమంలో అధ్యాపకులు, కళాశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## సింగరేణి పాఠశాలలో పౌష్టిక అల్పాహారం ప్రారంభం



**మందమర్రి, అక్టోబర్ 08 (తెలంగాణ వాణి)**
మందమర్రి సింగరేణి పాఠశాలలో విద్యార్థులకు పౌష్టిక అల్పాహారం అందించే కార్యక్రమాన్ని గురువారం ఏరియా జీఎం ఎన్. రాధాకృష్ణ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉదయాన్నే పోషకాహారం తీసుకోవడం వల్ల విద్యార్థుల్లో ఏకాగ్రత, ఆరోగ్యం మెరుగుపడతాయని అన్నారు. పిల్లలకు నాణ్యమైన, రుచికరమైన అల్పాహారం అందించడం అభినందనీయమని పేర్కొన్నారు. కార్యక్రమంలో డీజీఎం (పర్సనల్) సీహెచ్. అశోక్, ప్రధానోపాధ్యాయుడు జె. పురుషోత్తం, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పుష్కరాల పనులు పకడ్బందీగా పూర్తి చేయాలి



**నిర్మల్ టౌన్, అక్టోబర్ 08 (తెలంగాణ వాణి విలేఖరి):**
గోదావరి పుష్కరాల సందర్భంగా వివిధ శాఖల ఆధ్వర్యంలో చేపట్టిన పనులను గడువులోగా పకడ్బందీగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశి ఒచారు. బాసరలోని శ్రీ జ్ఞాన సరస్వతి అమ్మవారి దేవస్థానం ఈవో కార్యాలయంలో పుష్కరాల పనులపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. భక్తులకు తాగునీరు, మరుగుదొడ్లు, దుస్తులు మార్చుకునే గదులు, విశాలమైన పార్కింగ్ సదుపాయాలు కల్పించాలని సూచించారు. పనులను అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని, అవసరమైన అటవీ శాఖ అనుమతులు వెంటనే పొందాలని ఆదేశించారు. భక్తుల భద్రతకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, ఆర్డబ్ల్యూఎస్ ఈఈ సందీప్, హార్టికల్చర్ అధికారి రమణ, ఆలయ ఈవో అంజనా దేవి, తహసిల్దార్ పవన్ చంద్ర, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# డ్రగ్స్ పై ఉక్కుపాదం



హైదరాబాద్: తెలంగాణలో మాదకద్రవ్యాల మహమ్మారిని నిర్మూలించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉక్కుపాదం మోపారు. ముఖ్యంగా విద్యాసంస్థలు, కళాశాలల ప్రాంగణాల్లో మాదకద్రవ్యాల వినియోగాన్ని అరికట్టేందుకు కఠిన నిబంధనలు అమలు చేయాలని ఉన్నతాధికారులను ఆదేశించారు. హైదరాబాద్‌లో నిర్వహించిన ఉన్నత స్థాయి సమీక్షా సమావేశంలో ఆయన ఈ మేరకు కీలక మార్గదర్శకాలు జారీ చేశారు.కళాశాల ప్రాంగణాల్లో మాదకద్రవ్యాలకు సంబంధించి ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకున్నా, సంబంధిత యాజమాన్యాలనే బాధ్యులను చేయాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. డ్రగ్స్ నియంత్రణ విషయంలో యాజమాన్యాలకు అధికారాలు కల్పించడంతో పాటు, వారిని బాధ్యులను కూడా చేయాలని పేర్కొన్నారు. విద్యార్థుల ప్రవర్తనలో మార్పులను ఎప్పటికప్పుడు గమనించేందుకు ప్రతి కళాశాలలో ఒక ప్రత్యేక విభాగాన్ని (సెల్) ఏర్పాటు చేయాలని సూచించారు.మాదకద్రవ్యాలకు సంబంధించిన సమాచారాన్ని గోప్యంగా, సులభంగా చేరవేసేందుకు విద్యాసంస్థల్లో టోల్-ఫ్రీ నంబర్లు, ప్రత్యేక క్యూఆర్ కోడ్‌లను ఏర్పాటు చేసే అంశాలను పరిశీలించాలని అధికారులను కోరారు. క్యాంపస్ పరిసరాల్లో జరిగే అనుమానాస్పద కార్యకలాపాలపై నిరంతర నిఘా ఉంచేలా పటిష్ట వ్యవస్థను రూపొందించాలని ఆదేశించారు. డ్రగ్స్ బారిన పడిన వారిని గుర్తించడం, వారిని డీ-ఎడిక్షన్ కేంద్రాలకు పంపడం, తదనంతరం నేరస్తులను కఠినంగా శిక్షించడం అనే మూడంచెల
వ్యూహాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు. మాదకద్రవ్యాల కేసుల్లో పదేపదే నిందితులుగా మారుతున్న వారిపై మరింత కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. డ్రగ్స్ రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు అవసరమైతే మరిన్ని పటిష్టమైన నిబంధనలతో కొత్త చట్టాన్ని తీసుకువచ్చే అంశాన్ని పరిశీలించాలని అధికారులకు సీఎం రేవంత్ రెడ్డి దిశానిర్దేశం చేశారు.

# డిజిటల్ ఇండియా చట్టం..




ప్రస్తుత డిజిటల్ యుగంలో సోషల్ మీడియా వినియోగం పెను సవాలుగా మారుతున్న తరుణంలో కేంద్ర ప్రభుత్వం కీలక అడుగులు వేస్తోంది. మైనర్లు లేదా చిన్న పిల్లలు సోషల్ మీడియాకు బానిసలవుతున్నారనే ఆందోళనల నేపథ్యంలో వయస్సు ఆధారిత పరిమితులువిధించే అంశంపై ప్రభుత్వం తీవ్రంగా చర్చిస్తోంది. ఢిల్లీలో నిర్వహించిన ఒక కార్యక్రమంలో కేంద్ర ఐటీ, కమ్యూనికేషన్ల శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ ఈ విషయాన్ని వెల్లడించారు. పిల్లల మానసిక ఆరోగ్యం, ఆన్‌లైన్ భద్రతను దృష్టిలో ఉంచుకుని ఈ నిర్ణయం తీసుకోబోతున్నట్లు ఆయన సూచించారు.సోషల్ మీడియా వేదికలు యువతపై చూపిస్తున్న ప్రభావంపై ప్రపంచవ్యాప్తంగా చర్చ జరుగుతోంది. ఆస్ట్రేలియా వంటి దేశాలు ఇప్పటికే 16 ఏళ్ల లోపు పిల్లలకు సోషల్ మీడియాను నిషేధించే దిశగా చట్టాలు చేశాయి. భారత్‌లో కూడా ఇటువంటి నిబంధనలు తీసుకురావాలని ప్రభుత్వం భావిస్తోంది. మంత్రి అశ్విని వైష్ణవ్ మాట్లాడుతూ.. "పిల్లల భద్రత విషయంలో మేము రాజీ పడము. సోషల్ మీడియా వాడకానికి కనీస వయస్సు ఎంత ఉండాలనే దానిపై వివిధ వర్గాల నుంచి అభిప్రాయాలను సేకరిస్తున్నాము. దీనిపై ఇంకా తుది నిర్ణయం తీసుకోలేదు కానీ, లోతైన చర్చలు మాత్రం జరుగుతున్నాయి" అని స్పష్టం చేశారు.చిన్న వయస్సులోనే సోషల్ మీడియాకు అలవాటు పడటం వల్ల పిల్లల్లో ఏకాగ్రత తగ్గడం, నిద్రలేమి, సైబర్ బుల్లింగ్ వంటి సమస్యలు పెరుగుతున్నాయి. ముఖ్యంగా అశ్లీల కంటెంట్ లేదా హానికరమైన గేమింగ్ యాప్‌లు పిల్లల దారి మళ్లిస్తున్నాయని తల్లిదండ్రుల నుంచి పెద్ద ఎత్తున ఫిర్యాదులు అందుతున్నాయి. ప్రస్తుతం చాలా సోషల్ మీడియా సంస్థలు 13 ఏళ్లు నిండిన వారు ఖాతా తెరవవచ్చని చెబుతున్నప్పటికీ, వయస్సును ధృవీకరించే బలమైన వ్యవస్థలు లేవు. దీనివల్ల పదేళ్ల లోపు పిల్లలు కూడా తప్పుడు వివరాలతో లాగిన్ అవుతున్నారు. ప్రభుత్వం తీసుకురాబోయే కొత్త నిబంధనల వల్ల 'ఏజ్ వెరిఫికేషన్' ప్రక్రియ మరింత కఠినతరం కానుంది.అమెరికా, యూరోపియన్ దేశాల్లో కూడా సోషల్ మీడియా (సంస్థలపై కఠినమైన నిబంధనలు విధిస్తున్నారు. ఇన్‌స్టాగ్రామ్, టిక్‌టాక్ వంటి ప్లాట్‌ఫారమ్‌లు పిల్లల డేటాను ఎలా సేకరిస్తున్నాయి? వారికి ఎటువంటి కంటెంట్‌ను చూపిస్తున్నాయి? అనే దానిపై నిఘా పెరిగింది. భారత్ కూడా ఇప్పుడు అదే బాటలో పయనిస్తోంది. ప్రతిపాదిత 'డిజిటల్ ఇండియా చట్టం' లో భాగంగా సోషల్ మీడియా సంస్థలకు జవాబుదారీతనాన్ని పెంచాలని కేంద్రం యోచిస్తోంది.ప్రభుత్వం కేవలం నిషేధాలకే పరిమితం కాకుండా, డిజిటల్ అక్షరాస్యతను పెంచడంపై కూడా దృష్టి సారిస్తోంది. సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్‌లు తమ అల్గారిథమ్‌లను మార్చుకోవాలని, పిల్లలకు హాని కలిగించే కంటెంట్ రాకుండా చూడాలని మంత్రి సూచించారు. ఒకవేళ సంస్థలు ఈ నిబంధనలను ఉల్లంఘిస్తే భారీ జరిమానాలు విధించే అవకాశం కూడా ఉంది. అయితే ఈ ప్రక్రియలో ఇంటర్నెట్ స్వేచ్ఛకు, గోప్యతకు భంగం కలగకుండా చూడటం కూడా ప్రభుత్వానికి ఒక సవాలుగా మారింది.మొత్తానికి కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్ చేసిన ఈ వ్యాఖ్యలు సోషల్ మీడియా ప్రపంచంలో కలకలం రేపుతున్నాయి. డిజిటల్ ఇండియా చట్టం భారతదేశం నుండి దాని మొత్తం చరిత్రలో వెలువడే అత్యంత ముఖ్యమైన ఐటీ చట్టం అవుతుంది మరియు రాబోయే దశాబ్దం లేదా రెండు దశాబ్దాల పాటు మొత్తం దేశం యొక్క డిజిటల్ చట్టాలను సమర్థవంతంగా నియంత్రిస్తుంది. ఈ కొత్త చట్టంతో, దేశం తన డిజిటల్ చట్టాలను భవిష్యత్తుకు అనుగుణంగా మార్చుకోవాలని మరియు వ్యాపారాలు ప్రపంచ స్థాయిలో పోటీ పడటానికి వీలు కల్పించాలని ఆశిస్తోంది. అదనంగా, డిజిటల్ ఇండియా చట్టం యొక్క ముసాయిదా రూపకల్పనలో అనేక మంది వాటాదారులను (పౌరులను) పాల్గొనడానికి మరియు సంప్రదించడానికి భారత ప్రభుత్వం ప్రయత్నించింది, దీని నియమాలు మరియు చట్రం కనీసం వచ్చే దశాబ్దం పాటు దేశంలో సమగ్ర ఐటీ పర్యావరణ వ్యవస్థను ఏర్పాటు చేసేలా చూసుకోవాలి.అయితే, అంతిమ లక్ష్యం పౌరుల గోప్యతా హక్కుల కోసం బలమైన చట్టాలను నిర్ధారించడం మరియు ప్రభుత్వంపై నమ్మకాన్ని పెంపొందించడం మాత్రమే కాదు - డిజిటల్ ఇండియా చట్టం భారతీయ వ్యాపారాలకు డిజిటల్ ఆర్థిక వ్యవస్థను ప్రోత్సహించడానికి మరియు ప్రపంచంలోనే అత్యధిక జనాభా కలిగిన దేశంగా దేశాన్ని ప్రపంచవ్యాప్త డిజిటల్ పవర్‌హౌస్‌గా మార్చడానికి రూపొందించబడింది. డిజిటల్ ఇండియా చట్టం చుట్టూ కేంద్రీకృతమై, భారతదేశం 2026 నాటికి ట్రిలియన్ డాలర్ల డిజిటల్ ఆర్థిక వ్యవస్థను సాధించగలదని చంద్రశేఖర్ విశ్వసిస్తున్నారు. భారత పార్లమెంటు నవంబర్ 2022లో ప్రతిపాదించబడిన డిజిటల్ పర్సనల్ డేటా ప్రొటెక్షన్ బిల్లు, 2022 తో పాటు డిజిటల్ ఇండియా చట్టాన్ని అమలు చేయాలని యోచిస్తోంది . ఈ రెండు చట్టాలు ఒకదానికొకటి కలిసి పనిచేస్తాయి, డిజిటల్ పర్సనల్ డేటా ప్రొటెక్షన్ బిల్లు భారతదేశంలో వ్యక్తిగత డేటాను ప్రాసెస్ చేయడంపై మాత్రమే దృష్టి సారిస్తుంది. 2000 నాటి ఐటీ చట్టం చాలా కాలం చెల్లినది మరియు దాని ప్రారంభంలో "ఇంటర్నెట్" గురించి దాదాపుగా ప్రస్తావించబడలేదు. భారతదేశం ప్రపంచంలోనే అత్యధిక ఇంటర్నెట్ కనెక్షన్ ఉన్న దేశం అనే స్థాయికి చేరుకుంటున్నందున, , కానీ సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌లకు మాత్రమే నిర్వచించబడిన నియమాలు ఉన్నాయి. సమాచార భాగస్వామ్యాన్ని సులభతరం చేసే లేదా ఆన్‌లైన్ సేవలను అందించే ఏదైనా కంపెనీ లేదా ప్లాట్‌ఫారమ్‌ను మధ్యవర్తులు అంటారు. ఇతర ఆన్‌లైన్ ప్లాట్‌ఫామ్‌లను "స్వచ్ఛమైన మధ్యవర్తులు"గా వర్గీకరించారు మరియు కలిసి సమూహం చేశారు. మూడవ పక్షాల నుండి ఉద్దేశపూర్వక తప్పుడు సమాచారం లేదా ఇతర కంటెంట్ ఉల్లంఘనలకు సంబంధించి ఆన్‌లైన్ మధ్యవర్తులకు "సేఫ్ హార్బర్" రోగనిరోధక శక్తిని తొలగించడంగతంలో, సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్‌ల వంటి ఆన్‌లైన్ మధ్యవర్తులకు "సేఫ్ హార్బర్" చట్టపరమైన రోగనిరోధక శక్తి ఇవ్వబడింది, వారి సంబంధిత ప్లాట్‌ఫారమ్‌లలో పోస్ట్ చేయబడిన మూడవ పక్ష కంటెంట్‌పై వారికి ఎటువంటి నియంత్రణ లేనందున వాటిని సమర్థవంతంగా రక్షించింది. అయితే, మధ్యవర్తులకు రోగనిరోధక శక్తి ఇవ్వబడినందున, వారికి మూడవ పక్ష కంటెంట్ యొక్క నియంత్రణ లేదు, ఇది తరచుగా వాస్తవ తనిఖీ లేకపోవడం మరియు కంటెంట్ ఉల్లంఘనలను తొలగించకపోవడానికి దారితీస్తుంది. డిజిటల్ ఇండియా చట్టం ప్రకారం, ప్రతి మధ్యవర్తి వర్గం కొత్త నిబంధనలకు లోబడి ఉంటుంది,డిజిటల్ ఇండియా చట్టం కింద సైబర్ బెదిరింపు, వంచన, గుర్తింపు దొంగతనం , మోసం, డాక్సింగ్ మరియు హానికరమైన అనధికార వ్యక్తిగత సమాచారాన్ని పంచుకోవడం వంటి కొత్త రకాల సైబర్ నేరాలను కొత్త క్రిమినల్ నేరాలుగా వర్గీకరించాలని ఎలక్ట్రానిక్స్ మరియు ఐటీ మంత్రిత్వ శాఖ యోచిస్తోంది .
గతంలో, ఈ నేరాలకు జరిమానాలు విధించేవారు మరియు ఐటీ చట్టం ద్వారా నేరంగా పరిగణించబడలేదు.డిజిటల్ స్థలం (బిగ్ టెక్) యొక్క గుత్తాధిపత్యాన్ని తొలగించడంమరియు స్థానిక స్టార్టప్‌ల నుండి న్యాయమైన పోటీని మరియు వినియోగదారులకు మరిన్ని ఎంపికలను అనుమతించడం. పెద్ద యాడ్‌టెక్ కంపెనీలను నియంత్రించే ఇలాంటి సందర్భంలో, డిజిటల్ ఇండియాప్రభుత్వం తీసుకోబోయే నిర్ణయం కోట్లాది మంది భారతీయ విద్యార్థులు, యువత భవిష్యత్తుపై ప్రభావం చూపనుంది. తల్లిదండ్రులు, విద్యావేత్తలు మాత్రం ఈ దిశగా ప్రభుత్వం అడుగులు వేయడాన్ని స్వాగతిస్తున్నారు.

# రాష్ట్రోపాధ్యాయ సంఘం (ఎస్‌టీయూటీఎస్) సభ్యత్వ నమోదు కార్యక్రమం

తాండూరు; మంచిర్యాల జిల్లా తాండూరు మండలంలోని రేచిని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం రాష్ట్రోపాధ్యాయ సంఘం (ఎస్‌టీయూటీఎస్) సభ్యత్వ నమోదు కార్యక్రమం జిల్లా అధ్యక్షుడు భట్టారి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలోని పలువురు ఉపాధ్యాయులు రాష్ట్రోపాధ్యాయ సంఘంలో సభ్యత్వం స్వీకరించి సంఘ బలోపేతానికి తమ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా భట్టారి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, రాష్ట్రోపాధ్యాయ సంఘం గత 80 సంవత్సరాలుగా విద్యారంగ అభివృద్ధి, ఉపాధ్యాయుల హక్కుల పరిరక్షణ, సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాటం చేస్తోందని అన్నారు. ఉపాధ్యాయుల సంక్షేమం కోసం సంఘం అనేక ఉద్యమాలు చేపట్టిందని, భవిష్యత్తులో కూడా ఉపాధ్యాయుల హక్కుల సాధన కోసం మరింత బలంగా పోరాటం కొనసాగించేందుకు ప్రతి ఉపాధ్యాయుడు సంఘంలో సభ్యత్వం తీసుకుని సంఘాన్ని బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. జిల్లాలోని కొన్ని మండలాల్లో 2024 సంవత్సరం వేసవి శిక్షణ తరగతులకు సంబంధించిన సంపాదిత సెలవులు (ఈఎల్‌లు) ఇప్పటికీ మంజూరు కాకపోవడం ఆందోళన కలిగించే విషయమని పేర్కొన్నారు. సంబంధిత మండల విద్యాధికారులు, ప్రధానోపాధ్యాయులు వెంటనే స్పందించి పెండింగ్‌లో ఉన్న ఈఎల్‌లను ఉపాధ్యాయులకు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ప్రభుత్వం పెండింగ్‌లో ఉన్న కరవు భత్యం (డీఏ) బకాయిలను వెంటనే ప్రకటించాలని, వేతన సవరణ సంఘం (పీఆర్సీ) నివేదికను విడుదల చేసి కొత్త వేతన సవరణను అమలు చేయాలని కోరారు. అలాగే భవిష్య నిధి (జీపీఎఫ్), నూతన పెన్షన్ విధానం (సీపీఎస్), సంపాదిత సెలవులు (ఈఎల్) తదితర పెండింగ్ బిల్లులను తక్షణమే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అంతేకాకుండా సీపీఎస్ విధానాన్ని పూర్తిగా రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని, ఉపాధ్యాయుల ఉద్యోగ భద్రత, సామాజిక భద్రతను ప్రభుత్వం కాపాడాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో రవిబాబు, కృష్ణగౌడ్, రాజేంద్రప్రసాద్, సంతోష్, శ్రీనివాస్, మధుకర్, శ్రీలత, సుకుమాంజలి తదితర ఉపాధ్యాయులు పాల్గొని సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# అరుతడి పంటలు మాత్రమే పండించాలి




సిద్దిపేట : వర్షభావ పరిస్థితులను ఎదుర్కొనేందుకు అరుతడి పంటలు మాత్రమే పండించాలని జిల్లా కలెక్టర్ కె. హైమావతి రైతులకు సూచించారు. సిద్దిపేట అర్బన్ మండలం మిట్టపల్లి గ్రామంలో గల రైతు వేదికలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో విత్తనమేళా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ విత్తన మేళాను ప్రారంభించి రైతులకు ఆరుతడి పంటల విత్తనాలను అందించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ సంవత్సరం ఎల్ నినో ప్రభావంతో వర్షాలు సరిగా కురియడం లేదని, జిల్లాలో సాధారణంగా 256 మిల్లి మీటర్ల వర్షపాతం నమోదు కావాల్సింది ఉండగా కేవలం జిల్లాలో 176 మి వర్షపాతం మాత్రమే పడిందని అన్నారు. జిల్లాలో అన్ని మండలాలలో లోటు వర్షపాతం ఉందని హుస్నాబాద్, వర్గల్, ములుగు మండలాల్లో తీవ్ర వర్ష భావం ఉందని అన్నారు. నారువేసే సమయానికే ఇలా ఉంటే వరి కోత సమయం వరకు వరికి నీళ్లు ఎలా అందుతుందని అన్నారు. అందుకే ప్రభుత్వం ఆరుతడి పంటలు పండించుకునే విధంగా రైతులను అన్ని విధాలుగా ప్రోత్సహిస్తుందని తెలిపారు. వరి పండిస్తే ఒక ఎకరాకి ఒక రోజుకు 25 వేల లీటర్ల మీరు అవసరమని అదే నీటితో ఆరు నుండి ఎనిమిది ఎకరాల్లో మెట్ట పంటలను పండించవచ్చని అన్నారు. ఆరుతడి పంటలు పండిస్తే ఆదాయం రావడంతో పాటు నీటివినియోగం తగ్గుద్దనీ, ఈనెల 31 వరకు మొక్కజొన్న, పెసలు, మినుములు, అలసందలు, వేరుశనగ మొదలగు పంటలను వేసుకోవచ్చని, వర్షాభావ పరిస్థితుల్లో పండే రాగులు, కందులు, పొద్దుతిరుగుడు, మిల్లెట్స్, కొర్రలు, అరికెలు, ఆముదం తదితర పందాలను ఆగస్టు 30 వరకు విత్తుకోవచ్చని అన్నారు. రైతులు భూములను ఖాళీగా వదలకుండా ఖచ్చితంగా ఆరుతడి పంటలు వేయాలని సూచించారు. ఆయిల్ ఫామ్ వేసుకుంటే డ్రిప్, అంతరపంటలకు సబ్సిడీ లభిస్తుందని తెలిపారు. జిల్లాలో కూరగాయలు, ఆకుకూరలకు మంచి మార్కెటింగ్ ఉందని వాటిని పండించాలన్నారు. విబి జి రాంజీ, తెలంగాణ జలసిరి పథకాల ద్వారా వర్షపు నీటిని ఒడికట్టి భూగర్భ జలాలు పెంచుకునేలా ఫామ్ పాండ్ నిర్మించుకోవాలనీ తద్వారా భూగర్భ జలాల పెంపుతో పాటు చేపల పెంపకం కు మరియు కూరగాయలు ఇతర పంటలు వేసుకోవడానికి ఉపయోగపడతాయని తెలిపారు. బోర్ వెల్స్ రీఛార్జ్ స్ట్రక్చర్స్ నిర్మించి నీరు వృధా కాకుండా భూమిలోకి ఇంకెలా చూడాలని అన్నారు. ప్రభుత్వ కార్యాలయాల రూఫ్ టాప్ నుండి వచ్చే నీరు వృధా కాకుండా ఇంకుడు గుంతలను నిర్మించుకోవాలని, అలాగే ప్రతి ఇంటికి ఇంకుడు గుంతలు ఏర్పాటుచేసుకోవాలన్నారు. గత రబీ సీజన్లో రికార్డు స్థాయిలో 5 లక్ష 25 మెట్రిక్ తనుల వరి ధాన్యం పండిందని ధాన్యానికి రెండు సంవత్సరాల వరకు ఇబ్బంది లేదు అని తెలిపారు. ఎలాంటి పంటలు పండించిన రైతులు పండించిన పంటలకు ప్రభుత్వం మార్కెటింగ్ సౌకర్యం కల్పిస్తుందని తెలిపారు. శాస్త్రవేత్తల సలహాలు తీసుకొని మీ అనుభవాలను ఉపయోగించుకొని లాభదాయక పంటలు పండించుకోవాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రైతులకు సూచించారు.. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి మల్లయ్య, జిల్లా జిల్లా ఉద్యానవనాధికారి సువర్ణ, ఆత్మ కమిటీ చైర్మన్ పూజల గోపికృష్ణ, వ్యవసాయ అధికారి, స్థానిక సర్పంచ్ చింతల శ్రీనివాస్, వివిధ శాఖల మండల, గ్రామస్థాయి అధికారులు, వ్యవసాయశాఖ సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# నీట్ పేపర్ లీకేజీ మృతుల కుటుంబాలకు కోటి రూపాయలు నష్టపరిహారం ఇవ్వాలి

## -సిపిఐ నాయకులు డిమాండ్




నరసరావుపేట : నీట్ పేపర్ లీకేజీ కారణంగా ప్రాణాలు కోల్పోయిన విద్యార్థులకు పట్టణంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద దేశవ్యాప్త పిలుపులో భాగంగా భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో సోమవారం నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి కాసా రాంబాబు మాట్లాడుతూ, నీట్ పేపర్ లీకేజ్ వ్యవహారంలో దేశవ్యాప్తంగా విద్యార్థులు రోడ్ల మీదకు వచ్చి ఆందోళనలు మరియు దేశ రాజధాని ఢిల్లీ నగరంలో జంతర్ మంతర్ దగ్గర లక్షలాది మంది విద్యార్థులు నరేంద్ర మోడీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన, ఆందోళన కార్యక్రమాలు చేయడం వలన కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయడం మన దేశ విద్యార్థులు,యువత విజయం అని అన్నారు. ఈ విజయం బిజెపి ప్రభుత్వ అహంకారానికి పరాజయం. ప్రజాస్వామ్య పద్ధతలలో ఢిల్లీ నగరంలో విద్యార్థులు శాంతియుతంగా ప్రజాస్వామ్య పద్ధతిలో నిరసన వ్యక్తం చేస్తుంటే బిజెపి ప్రభుత్వం ఢిల్లీ పోలీసులతో విద్యార్థులపై లాఠీచార్జి చేయించడం మరియు అక్రమ కేసులు పెట్టడాన్ని సిపిఐ ఖండిస్తుంది, వ్యతిరేకిస్తుందని వారు అన్నారు. విద్యార్థులపై పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేయాలని, విద్యార్థులకు ఢిల్లీ పోలీసులు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. నీట్ పేపర్ లీక్ అవినీతి, కారణంగా ప్రాణాలు కోల్పోయిన విద్యార్థులకు ఒక్కొక్కరికి కోటి రూపాయలు నష్టపరిహారం ఇవ్వాలని, విద్యా సంస్కరణలు లో భాగంగా తీసుకొచ్చిన ఎన్ ఈ పి -2020, ఎన్ టి ఏ ని రద్దు చేయాలని, విద్యలో సంస్కరణలు తీసుకొని తెచ్చేటప్పుడు విద్యావేత్తల సలహాలు తీసుకొని రావాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. బిజెపి నేతత్వంలోని ప్రభుత్వ దుష్పరిపాలనకు వ్యతిరేకంగా పోరాటాన్ని తీవ్రతరం చేయడానికి రాజ్యాంగాన్ని ప్రజాస్వామ్యాన్ని కాపాడడానికి మన సంకల్పాన్ని దిశగా, రాజ్యాంగ స్ఫూర్తితో ప్రజాస్వామ్య పరిరక్షణకై మరోసారి యువత నడుం బిగించే విధంగా కార్యక్రమాలు చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కార్యదర్శి సత్యనారాయణ రాజు, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు మహంకాళి సుబ్బారావు, ఎఐటియుసి సీనియర్ నాయకులు ఉప్పలపాటి రంగయ్య, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి వైదన వెంకట్, ఏఐవైఎఫ్ నాయకులు రాజు, కొయ్యశీను, తదితరులు పాల్గొన్నారు.

# పోలీసు శాఖలో కృత్రిమ మేధస్సు..

## -సాంకేతిక పరిజ్ఞాన వినియోగంపై శిక్షణ

## -పీటీసీలో కార్యక్రమాన్ని ప్రారంభించిన సీపీ గౌష్ ఆలం



కరీంనగర్ : ఆధునిక సాంకేతికతతో నేర నియంత్రణ, దర్యాప్తులో మరింత సామర్థ్యం పెంపే లక్ష్యం తెలంగాణ రాష్ట్ర పోలీసు శాఖ ఆధ్వర్యంలో కానిస్టేబుళ్లను ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో తీర్చిదిద్దే లక్ష్యంతో నిర్వహిస్తున్న శిక్షణ కార్యక్రమాన్ని కరీంనగర్ పోలీస్ ట్రైనింగ్ సెంటర్ పిటిసి కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం ప్రారంభించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ. సాంకేతికత వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రస్తుత పరిస్థితుల్లో పోలీసు శాఖ కూడా అదే స్థాయిలో సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకుని ప్రజలకు మరింత సమర్థవంతమైన సేవలు అందించాల్సిన అవసరం ఉందన్నారు. కృత్రిమ మేధస్సు ఏఐ డిజిటల్ ఫోరెన్సిక్స్, సైబర్ సెక్యూరిటీ, డేటా అనలిటిక్స్, స్మార్ట్ సర్వైలెన్స్ వంటి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం నేరాల నియంత్రణ, దర్యాప్తు, ప్రజా భద్రతలో కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 2018, 2020 మరియు 2024 బ్యాచ్‌లకు చెందిన కానిస్టేబుళ్లకు ఈ ప్రత్యేక శిక్షణ కార్యక్రమాన్ని తెలంగాణ రాష్ట్ర పోలీసు శాఖ నిర్వహిస్తోందని తెలిపారు. ఇందులో భాగంగా కరీంనగర్ పోలీస్ ట్రైనింగ్ సెంటర్‌లో మూడు కమిషనరేట్లు నిజామాబాదు,కరీంనగర్, సిద్దిపేట ఆరు జిల్లాలకు ఆదిలాబాద్, నిర్మల్, జగిత్యాల, సిరిసిల్ల, కామారెడ్డి, ఆసిఫాబాద్ చెందిన పోలీసు సిబ్బందికి మొత్తం 11 దశల్లో శిక్షణ అందించనున్నట్లు చెప్పారు. ప్రతి దశలో 80 మంది కానిస్టేబుళు పాల్గొంటారని, ప్రతి బ్యాచ్‌కు ఐదు రోజుల పాటు శిక్షణ నిర్వహించనున్నట్లు వివరించారు. శిక్షణలో భాగంగా ఏఐ ఆధారిత పోలీసింగ్, డిజిటల్ సాక్ష్యాల నిర్వహణ, సైబర్ నేరాల గుర్తింపు మరియు నివారణ, స్మార్ట్ సర్వైలెన్స్ వ్యవస్థలు, దర్యాప్తులో సాంకేతిక వినియోగం, డేటా విశ్లేషణ, నైతిక విలువలు, గోప్యతా నిబంధనలు, చట్టపరమైన అంశాలపై నిపుణులచే ప్రాయోగిక శిక్షణ అందించనున్నట్లు తెలిపారు. పోలీసు సిబ్బంది సాంకేతికంగా మరింత నైపుణ్యం సాధించి ప్రజలకు వేగవంతమైన, పారదర్శకమైన, సమర్థవంతమైన సేవలు అందించే విధంగా ఈ శిక్షణ ఎంతో ఉపయోగపడుతుందని సీపీ గౌష్ ఆలం పేర్కొన్నారు. తెలంగాణ పోలీసు శాఖను భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా సాంకేతికంగా మరింత బలోపేతం చేయడంలో ఈ కార్యక్రమం కీలక మైలురాయిగా నిలుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పీటీసీ ప్రిన్సిపల్ అడిషనల్ ఎస్పీ ఎం. పిచ్చయ్య, వైస్ ప్రిన్సిపల్ ఏసీపీ గంగాధర్, ఏసీపీ లు విజయపాల్ రెడ్డి, బి. నారాయణ ఇతర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# Faria Abdullah



## 'సిగ్మా' జర్నీ మరువలేనిదిగా మారుతోంది..

### ఫరియా అబ్దుల్లా ఆసక్తికర కామెంట్స్

యంగ్ బ్యూటీ ఫరియా అబ్దుల్లా 'సిగ్మా'తో కోలీవుడ్ ఇండస్ట్రీకి గ్రాండ్ ఎంట్రీ ఇచ్చింది. లైకా ప్రొడక్షన్స్ బ్యానర్‌పై నిర్మించగా.. సందీప్ కిషన్ హీరోగా, జాసన్ సంజయ్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ యాక్షన్ అడ్వెంచర్ డ్రామా అక్టోబర్2న విడుదలై బాక్సాఫీస్ వద్ద పాజిటివ్ టాక్‌తో దూసుకుపోతోంది. ఈనేపథ్యంలో.. తాజాగా, ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న ఫరియా అబ్దుల్లా ఆసక్తికర విషయాలను పంచుకున్నారు. దర్శకుడు జాసన్ సంజయ్‌తో కలిసి పనిచేయడం నిజంగా ఒక అద్భుతమైన అనుభూతినిచ్చిందని ఫరియా తెలిపారు. తాను ఏం తెరకెక్కించాలనుకుంటున్నాడనే దానిపై ఆయనకు ఎంతో స్పష్టత, ఆత్మవిశ్వాసం ఉన్నాయని, అదే ఉత్సాహం తమ అందరిలోనూ జోష్ నింపిందని ఆమె చెప్పారు. మేమందరం కలిసి ఈ ప్రాజెక్ట్‌ను చాలా ఆస్వాదిస్తూ చేశామని తెలిపారు. 'సిగ్మా'తో తన తమిళ ప్రయాణాన్ని ప్రారంభించడం అద్భుతమైన అనుభవంగా ఫరియా పేర్కొన్నారు. సినిమాను థియేటర్లలో చూస్తూ, ప్రేక్షకుల నుంచి వస్తున్న ఆదరణను గమనిస్తుంటే ఈ జర్నీ మరింత మరువలేనిదిగా మారుతోందని ఆమె సంతోషం వ్యక్తం చేశారు. ఈ చిత్రంలో భాగం కావడం, ఆడియెన్స్ నుంచి అద్భుతమైన ఆదరణ పొందడం చాలా ఆనందంగా ఉందని ఆమె వెల్లడించారు. ప్రస్తుతం ఈ కామెంట్స్ సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి.

## 'రామాయణం' నుంచి ఫస్ట్ లుక్!



బాలీవుడ్ దర్శకుడు నితేష్ తివారీ అత్యంత ప్రతిష్టాత్మకంగా తెరకెక్కిస్తున్న పౌరాణిక చిత్రం 'రామాయణం' నుంచి తాజాగా మేకర్స్ మరో ఆసక్తికర అప్‌డేట్‌ను విడుదల చేశారు. ఈ చిత్రంలో అయోధ్య రాజు దశరథుడిగా నటిస్తున్న సీనియర్ నటుడు అరుణ్ గోవిల్ పోస్టర్‌ను చిత్ర బృందం సోషల్ మీడియా వేదికగా పంచుకుంది. గతంలో రామానంద్ సాగర్ తెరకెక్కించిన ఐకానిక్ టీవీ సీరియల్ 'రామాయణ్'లో రాముడి పాత్రలో నటించి దేశవ్యాప్తంగా అపారమైన గుర్తింపు తెచ్చుకున్న అరుణ్ గోవిల్, దశాబ్దాల తర్వాత మళ్లీ అదే రామాయణ కథలోకి రావడం విశేషం.

ఒకప్పుడు ఒక తరానికి రాముడిని పరిచయం చేసిన ఆయన, ఇప్పుడు అయోధ్య రాజుగా రామాయణ ప్రపంచంలోకి తిరిగి వస్తున్నారు. దశరథుడిగా అరుణ్ గోవిల్ అంటూ చిత్రబృందం రాసుకొచ్చింది. ఈ పోస్టర్‌లో 68 ఏళ్ల అరుణ్ గోవిల్ రాజసంగా అయోధ్య సింహాసనంపై కూర్చున్నట్లుగా కనిపించారు. ఈ చిత్రంలో రణ్‌బీర్ కపూర్ రాముడిగా, సాయి పల్లవి సీతగా నటిస్తుండగా, అరుణ్ గోవిల్ కీలకమైన దశరథ మహారాజు పాత్రలో కనిపించనున్నారు. ఈ సినిమా మొదటి భాగం నవంబర్ 6, 2026న దీపావళి కానుకగా విడుదల కానుండగా, రెండో భాగం 2027 దీపావళికి ప్రేక్షకుల ముందుకు రానుంది. హిందీ, తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ భాషలతో పాటు ఐమ్యాక్స్ ఫార్మాట్‌లోనూ ఈ చిత్రం విడుదల కానుంది.

## 'ఆయా షేర్' వీడియో సాంగ్ విడుదల..

### ఈ పాటతోనే 'ది ప్యారడైజ్'చిత్రానికి భారీ హైప్!



నేచురల్ స్టార్ నాని హీరోగా, 'దసరా' ఫేమ్ శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో తెరకెక్కుతున్న భారీ పాన్ ఇండియా చిత్రం 'ది ప్యారడైజ్'. ఎస్ఎల్‌వీ సినిమాస్ బ్యానర్‌పై సుధాకర్ చెరుకూరి ప్రతిష్టాత్మకంగా నిర్మించిన ఈ సినిమా బాక్సాఫీస్ దగ్గర మంచి వసూళ్లు రాబట్టింది. అయితే ఈ సినిమా విడుదలకు ముందే పాటలు, మాస్ ఎలివేషన్స్‌తో 'ది ప్యారడైజ్' సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారింది.ఇక ఈ చిత్రానికి సంబంధించిన తొలి పాట 'ఆయా షేర్' ఇప్పటికే ప్రేక్షకులను విపరీతంగా ఆకట్టుంది యూట్యూబ్‌తో పాటు డిజిటల్ వేదికలపై కూడా ఈ సాంగ్ అనేక రికార్డులు సాధించింది. దీంతో పాటు 'ది ప్యారడైజ్' మ్యూజికల్ ప్రమోషన్స్‌లో ఈ పాట కీలకంగా మారింది. తాజాగా ఈ పాటకి సంబంధించిన ఫుల్ వీడియో విడుదల చేశారు. ఈ పాటలోని నాని సిగ్నేచర్ స్టెప్పులకి ప్రతి ఒక్కరు ఫిదా అవుతున్నారు.

'ఆయా షేర్' పాటకు అనిరుధ్ రవిచందర్ అందించిన హై-వోల్టేజ్ సంగీతం ప్రధాన ఆకర్షణగా నిలిచింది. కాసర్ల శ్యామ్ రాసిన ఎనర్జిటిక్ సాహిత్యానికి అద్దుల జంగిరెడ్డి, అర్జున్ చాందీ తమదైన శైలిలో గాత్రాన్ని అందించారు. పాటలోని క్యాచీ ట్యూన్, పవర్‌ఫుల్ బీట్స్, మాస్ కొరియోగ్రఫీ ప్రేక్షకులను విపరీతంగా ఆకట్టుకున్నాయి.యూత్, కాలేజీ విద్యార్థులతో పాటు అన్ని వర్గాల ప్రేక్షకుల్లో ఈ పాటకు మంచి క్రేజ్ ఏర్పడింది. సోషల్ మీడియా రీల్స్ నుంచి పబ్లిక్ ఈవెంట్స్, వేడుకల వరకు 'ఆయా షేర్' సందడి కనిపించింది. ముఖ్యంగా పాటలోని బీట్స్, హుక్ స్టెప్పులు అభిమానులను ఆకట్టుకోవడంతో ఇది సెలబ్రేషన్ సాంగ్‌గా మారిపోయింది.

'దసరా' వంటి ఊరమాస్ విజయాన్ని అందించిన శ్రీకాంత్ ఓదెల.. 'ది ప్యారడైజ్'లో నానిని మరింత రగ్గడ్, పవర్‌ఫుల్ పాత్రలో చూపించారు. నాని లుక్, బాడీ లాంగ్వేజ్, మేనరిజమ్స్, స్క్రీన్ ప్రెజెన్స్ ప్రేక్షకుల్లో ఆసక్తిని పెంచాయి. ఇప్పటివరకు కనిపించని విధంగా నాని కొత్త అవతార్‌లో కనిపించడం సినిమాపై అంచనాలు మరింత పెంచింది. కాయాదు లోహర్ కథానాయికగా నటించిన ఈ చిత్రంలో కలెక్షన్ కింగ్ మోహన్ బాబు, రాఘవ్ జుయల్, బాబు మోహన్, సంపూర్ణేష్ బాబు కీలక పాత్రల్లో నటించారు.

## సంక్రాంతి రేసు నుంచి 'విశ్వంభర' ఔట్..

### మార్చిలో మెగాస్టార్ డబుల్ ట్రీట్!




మెగాస్టార్ చిరంజీవి హీరోగా 'బింబిసార' ఫేమ్ వశిష్ఠ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ప్రతిష్టాత్మక సోషియో ఫాంటసీ చిత్రం 'విశ్వంభర'. భారీ బడ్జెట్‌తో, అత్యున్నత సాంకేతిక ప్రమాణాలతో రూపొందుతున్న ఈ విజువల్ వండర్‌పై మొదటి నుంచే భారీ అంచనాలు ఉన్నాయి. ఇప్పటికే షూటింగ్ పూర్తికావడంతో పాటు పోస్ట్ ప్రొడక్షన్ పనులు కూడా తుది దశకు చేరుకున్నాయి. అయితే ఈ సినిమా ఎప్పుడు ప్రేక్షకుల ముందుకు వస్తుందనే విషయంలో కొంతకాలంగా కొనసాగుతున్న సస్పెన్స్‌కు త్వరలోనే తెరపడే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఫిలింనగర్ వర్గాల సమాచారం ప్రకారం.. 'విశ్వంభర'ను 2027 మహాశివరాత్రి సందర్భంగా మార్చి నెలలో ప్రపంచవ్యాప్తంగా విడుదల చేసేందుకు చిత్రబృందం సన్నాహాలు చేస్తున్నట్లు తెలుస్తోంది. అయితే దీనిపై నిర్మాణ సంస్థ నుంచి అధికారిక ప్రకటన రావాల్సి ఉంది.

వాస్తవానికి 'విశ్వంభర' ఎప్పుడో ప్రేక్షకుల ముందుకు రావాల్సి ఉంది. కానీ ఇది సోషియో ఫాంటసీ కథ కావడంతో సినిమాలోని విజువల్స్, గ్రాఫిక్స్ అత్యంత సహజంగా, అద్భుతంగా కనిపించాలనే ఉద్దేశంతో మేకర్స్ ఎక్కువ సమయం తీసుకున్నట్లు తెలుస్తోంది. విజువల్ ఎఫెక్ట్స్ విషయంలో ఎలాంటి లోటుపాట్లు ఉండకూడదనే ఉద్దేశంతో అంతర్జాతీయ స్థాయి నిపుణులతో పనులు చేయించినట్లు సమాచారం. క్వాలిటీ విషయంలో రాజీపడకపోవడం వల్లే సినిమా విడుదలలో ఆలస్యం జరిగినట్లు టాక్. ప్రస్తుతం సినిమా తుది కాపీకి సంబంధించిన పనులు పూర్తయినప్పటికీ.. భారీ స్థాయి చిత్రానికి సరైన విడుదల తేదీ, సోలో రిలీజ్ అవకాశాన్ని చూసుకుంటున్నారని సినీ వర్గాల్లో చర్చ జరుగుతోంది.

మెగాస్టార్ చిరంజీవి సినిమాలకు సంక్రాంతి సీజన్ ప్రత్యేకమైనది. దీంతో 'విశ్వంభర' కూడా 2027 సంక్రాంతి బరిలోకి వస్తుందని గతంలో ప్రచారం జరిగింది. అయితే అదే సమయంలో చిరంజీవి-బాబీ కొల్లి కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న మరో భారీ చిత్రం 'కాకా'ను జనవరి 13న విడుదల చేయనున్నట్లు మేకర్స్ ప్రకటించారు.ఒకే హీరో నటించిన రెండు భారీ చిత్రాలు ఒకే పండుగ సీజన్‌లో విడుదలైతే కలెక్షన్ల పరంగా ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉంది. దీంతో రెండు సినిమాల మధ్య పోటీ లేకుండా 'విశ్వంభర'ను సంక్రాంతి రేసు నుంచి తప్పించి మార్చిలో విడుదల చేయాలని నిర్ణయించినట్లు సమాచారం. 'విశ్వంభర'ను మహాశివరాత్రి సీజన్‌కు తీసుకురావడం వెనుక మరో కారణం కూడా ఉందని తెలుస్తోంది. ఫాంటసీ కథాంశం, దైవిక అంశాలతో తెరకెక్కుతున్న ఈ సినిమాకు శివరాత్రి పండుగ వాతావరణం మరింతగా కలిసొస్తుందని చిత్రబృందం భావిస్తున్నట్లు సమాచారం.అదే జరిగితే సంక్రాంతికి 'కాకా'తో సందడి చేయనున్న చిరంజీవి.. కేవలం రెండు నెలల వ్యవధిలోనే మార్చిలో 'విశ్వంభర'తో మరోసారి ప్రేక్షకుల ముందుకు రానున్నారు. ఒకే ఏడాది తొలి మూడు నెలల్లోనే మెగాస్టార్ నుంచి రెండు భారీ చిత్రాలు విడుదల కానుండటం అభిమానులకు డబుల్ ట్రీట్‌గా మారనుంది.




## ఆకట్టుకుంటున్న 'హైకూ' ట్రైలర్!

### లేడీస్ కాలేజీలో చేరిన అబ్బాయి..

తమిళ దర్శకుడు యువరాజ్ చిన్నసామి దర్శకత్వంలో తెరకెక్కిన క్యూట్ రొమాంటిక్ కామెడీ ఎంటర్‌టైనర్ 'హైకూ'. ఈ సినిమాకు సంబంధించిన తెలుగు ట్రైలర్ తాజాగా విడుదలైంది. ఈ ట్రైలర్ చూ స్తుంటే.. మహిళా కాలేజీలో అనుకోకుండా మన హీరో జాయిన్ అవుతాడు. మరి అతడు జాయిన్ అయ్యాక ఏం జరిగింది. కాలేజీలో హీరో పడే పాట్లు, ఆ తర్వాత అనుకోని పరిస్థితులలో ఇద్దరు అమ్మాయిల మధ్య నలిగిపోయే ట్రయాంగిల్ లవ్ ట్రాక్ ట్రైలర్‌లో ఎంతో ఆసక్తికరంగా చూపించారు. 'కోర్ట్' సినిమాతో తెలుగు ప్రేక్షకులను అలరించిన శ్రీదేవి అప్పల ఈ చిత్రంలోనూ లీడ్ రోల్‌లో నటిం చగా, హీరో ఏగన్ మరియు ఫెమినా జార్జ్ జోడీ స్క్రీన్‌పై చాలా ఫ్రెష్‌గా కనిపించారు. సిద్ధు కుమార్ అందించిన సంగీతం, ప్రియేష్ గురుస్వామి సినిమాటోగ్రఫీ విజువల్స్‌ను చాలా కలర్‌ఫుల్‌గా, రిచ్‌గా ప్రెజెంట్ చేశాయి. విజన్ సినిమా హౌస్ బ్యానర్‌పై డా. డి. అరులానందు, మాథెవో అరులా నందు ఈ చిత్రాన్ని నిర్మించారు. ఈ ఫీల్-గుడ్ రొమాంటిక్ ఎంటర్‌టైనర్ అక్టోబర్ 23, 2026 న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కానుంది.

## రజినీకాంత్ 'జైలర్ 2' సెన్సార్ పూర్తి..



సూపర్ స్టార్ రజినీకాంత్ నటిస్తున్న మోస్ట్ అవేటెడ్ యాక్షన్ ఎంటర్‌టైనర్ 'జైలర్ 2' విడుదలకు సిద్ధమవుతోంది. నెల్సన్ దిలీప్‌కుమార్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమా అక్టోబర్ 15న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో గ్రాండ్‌గా రిలీజ్ కాబోతుండగా తాజాగా ఈ చిత్రం. సెన్సార్ కార్యక్రమాలను పూర్తి చేసుకుంది. సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఫిల్మ్ సర్టిఫికేషన్ ఈ చిత్రానికి 'యూ/ఏ 16 ప్లస్' సర్టిఫికేట్‌ను జారీ చేసింది. సోషల్ మీడియాలో సర్క్యులేట్ అవుతున్న సెన్సార్ వివరాల ప్రకారం, 'జైలర్ 2' సినిమా నిడివి 165 నిమిషాల 18 సెకన్లుగా లాక్ చేయబడింది. అంటే ఇది మూడు గంటల కంటే తక్కువ సమయమే ఉంది. 2023లో వచ్చిన బ్లాక్‌బస్టర్ చిత్రం 'జైలర్' రన్‌టైమ్ సుమారు 168 నిమిషాలు కాగా, దానితో పోలిస్తే ఈ సీక్వెల్ కేవలం మూడు నిమిషాలు మాత్రమే తక్కువగా ఉంది. భారీ తారాగణం, కొత్త పాత్రలతో ఈ ఫ్రాంచైజీని మరింత విస్తరిస్తూ నెల్సన్ ఈ చిత్రాన్ని తెరకెక్కించారు. సన్ పిక్చర్స్ నిర్మిస్తున్న ఈ చిత్రంలో రజినీకాంత్ మరోసారి ముత్తువేల్ పాండియన్ పాత్రలో కనిపించనున్నారు. మొదటి భాగం విజయవంతం కాగా, ఈ సీక్వెల్‌లో ఎస్.జె. సూర్య, విద్యాబాలన్, సూరజ్ వటటంజారమూడు, మిథున్ చక్రవర్తి వంటి ప్రముఖ నటులతో పాటు మోహన్‌లాల్, శివరాజ్‌కుమార్ కూడా తిరిగి తమ పాత్రల్లో అలరించనున్నారు.

Printed, Published & Owned by JERIPOTHULA SAMPATH, Printed at SRI BALAJI, H.No. 4-4-85, Tilak road, District Karimnagar. 505 001 (T.S)Published at H.No. 3-6-307, Subhash Nagar, Karimnagar MDI: District, Karimnagar -505 001 (T.S) Editor: JERIPOTHULA SAMPATH, RNI NO. APTEL/2012/53127 CELL:9912758107, telanganavanil@gmail.com